మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 260 | సోమవారం 28 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3




**కోహ్లీ, గిల్ సెంచరీల మోత.. తొలి వన్డేలో టీమిండియా గ్రాండ్ విక్టరీ**



## ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన



ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం

నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన

గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే

సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

2లో




### పడకేసిన పల్లెలు.. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిట

పల్నాడు సీమను అంతుచిక్కని విషజ్వరాలు వణికిస్తున్నాయి. ఇటీవల తుఫాను, అల్పపీడన ప్రభావంతో కురిసిన ఎడతెరిపిలేని వర్షాలు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలను రోగాల మయంగా మార్చేశాయి. ఎటుచూసినా పారిశుద్ధ్య లోపం, గుంతల్లో నిల్వ ఉన్న మురుగునీరు, దోమల సైన్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా ప్రతి ఇంటా ఒక్కరైనా మంచాన పడటంతో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట మొదలుకొని చిలకలూరిపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల, వినుకొండ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తున్న ఈ వైరల్ ఫీవర్లతో కుటుంబాలకు కుటుంబాలే ఆసుపత్రుల పాలవుతున్నాయి.

**వైరస్ ముమ్మరం దాడి** గత కొద్దిరోజులుగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న విపరీతమైన మార్పులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పగటిపూట తీవ్రమైన ఉక్కపోత, ఎండ.. రాత్రి వేళల్లో వర్షం, చలిగాలులతో కూడిన ఉష్ణోగ్రతల వ్యత్యాసం వైరస్‌ల విజృంభణకు అనుకూలంగా మారింది. తీవ్రమైన జ్వరం, ఒళు నొప్పులు, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు, దగ్గు, గొంతునొప్పితో పాటు జలుబు లక్షణాలతో రోగులు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. సాధారణంగా వచ్చే జ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు కూడా కనిపిస్తుండటంతో జనం ఆందోళన చెందుతున్నారు. ప్లేట్‌లెట్లు వేగంగా పడిపోతుండటంతో బాధితులు ప్రైవేటు ల్యాబ్‌లు, ఆసుపత్రులకు వేలకు వేలు గుమ్మరించాల్సి వస్తోంది.

**పడకేసిన పారిశుద్ధ్యం.. కలుషిత నీటితో ముప్పు:** వర్షపు నీరు వీధుల్లో, ఖాళీ స్థలాల్లో నిలిచిపోయి మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. చాలా గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో పూడికతీత పనులు సకాలంలో చేపట్టకపోవడంతో మురుగు నీరు నివాసాల మధ్యే నిల్వ ఉండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. మరోవైపు తాగునీటి పైపులైన్లు లీకేజీలకు గురై మురుగు నీటితో కలిసిపోతుండటంతో కలుషిత నీటి సరఫరా జరుగుతోందని గ్రామీణులు ఆరోపిస్తున్నారు. రక్షిత మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ ప్రక్రియ నామమాత్రంగానే సాగుతోందని, బ్లీచింగ్ చల్లే నాథుడే కరువయ్యాడని ప్రజలు మండిపడుతున్నారు.

## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం



స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం

కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలన్న పల్లా

గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం

అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం

టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు

2లో

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు.

## ఏపీలో కరోనా శకం ముగిసినట్టేనా?..

గత 33 రోజులుగా ఏపీలో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదన్న మంత్రి

ప్రస్తుతం రాష్ట్రంలో యాక్టివ్ కేసులు ఏవీ లేవని ప్రకటన

గత 94 రోజుల్లో 78 మందికి పాజిటివ్

పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామన్న మంత్రి

2లో



రాష్ట్రంలో గత 33 రోజులుగా ఒక్క కొత్త కరోనా కేసు కూడా నమోదు కాలేదని, ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య సున్నాకు చేరుకుందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. ఈ పరిణామంతో రాష్ట్రం కరోనా మహమ్మారి నుండి దాదాపుగా విముక్తి పొందినట్లయింది. శనివారం మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక్క పాజిటివ్ కేసు కూడా వెలుగు చూడలేదని ఆయన తెలిపారు. దీంతో వైద్యారోగ్య శాఖ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.

## రేపటి నుంచి ఉద్యోగుల సమ్మె

సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

ఐదు రోజుల పని విధానం అమలు చేయాలంటూ యూఎఫ్‌బీయూ డిమాండ్

ఏటీఎం ఛార్జీలకు తాత్కాలిక మినహాయింపు..

2లో




బ్యాంకు ఉద్యోగులు మరోసారి సమ్మె బాట పట్టారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల దేశవ్యాప్త సమ్మె జరగనుంది.

## విజయవాడలో సచివాలయ ఉద్యోగుల ఆందోళన..



విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత

ధర్నా చౌక్‌కు వెళ్లకుండా ఉద్యోగులను అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్ట్

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి హామీ

రాజకీయ లబ్ధి కోసమే కొందరు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ

లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగుల స్పష్టీకరణ

2లో




## జనసేనకు జవసత్వాలు- భవిష్యత్తుకు 'పవన్' బలమైన పునాదులు

సేనాని వ్యూహంతో దూసుకుపోతున్న జన సైన్యం

పార్టీలకు అతీతంగా యువ నేతల మద్దతు

పార్టీలోకి భారీగా చేరికలకు పకడ్బందీ కార్యాచరణ

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు కీలక నేతల ఆసక్తి

ఏపీ రాజకీయాల్లో చాపకింద నీరులా మారుతున్న పరిణామాలు

యువతరం చూపు.. వైసీపీకి మైనస్.. జనసేనకు ప్లస్ అన్న చర్చ

జోరందుకున్న విశ్లేషణలు.. సర్వే నివేదికల ప్రస్తావన

తెలంగాణలోనూ అదే వ్యూహంతో విస్తరణకు ప్రణాళిక

2లో

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన గుర్తింపు సాధించిన జనసేన పార్టీ భవిష్యత్తు విస్తరణపై దృష్టి సారించింది. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒకవైపు ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూనే.. మరోవైపు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా వ్యూహాలు అమలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువ నాయకత్వాన్ని ఆకర్షించడం, ఇతర పార్టీల్లోని క్రియాశీలక



## ఆ రెండు పార్టీలతో నష్టమే.. ఈ నెల 30న ఆధారాలతో వస్తా:

ఈ నెల 30న విశాఖలో విజయసాయి రెడ్డి కీలక ప్రెస్‌మీట్

రెండు కుటుంబ పార్టీల వల్ల రాష్ట్రానికి నష్టమంటూ ఆరోపణ

ఆధారాలతో సహా వివరాలు బయటపెడతానని ప్రకటన

ఉత్తరాంధ్ర సమస్యలు, మత మార్పిడులపైనా మాట్లాడనున్నట్లు వెల్లడి

ప్రజల ముందు మరో 5 కొత్త ప్రతిపాదనలు ఉంచనున్న విజయసాయి

2లో

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి మరో కీలక ప్రెస్‌మీట్‌కు సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ రాజకీయ పార్టీల వల్ల ప్రయోజనం లేకపోగా, తీవ్ర నష్టం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెడతానని ఆయన ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు, విశాఖపట్నంలోని దసపల్లా హోటల్ వేదికగా ఈ వివరాలను వెల్లడిస్తానని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పలు కీలక అంశాలను ప్రస్తావించనున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయం, ప్రస్తుత రాజకీయాల్లోని తెరవెనుక పొత్తులు, గిరిజనులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మత మార్పిడుల వంటి విషయాలపై మాట్లాడతానని స్పష్టం చేశారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యేపై చీటింగ్ కేసు..



వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నబత్తుని శివకుమార్‌పై చీటింగ్ కేసు నమోదు

రూ.3 కోట్ల రుణం కోసం అమ్మేసిన భూమిని తనఖా పెట్టారని ఆరోపణ

ఫైనాన్స్ కంపెనీ ఫిర్యాదుతో శివకుమార్, ఆయన భార్యపై ఎఫ్ఐఆర్

వడ్డీలతో కలిపి బకాయి రూ. 5 కోట్లు దాటినట్లు వెల్లడి

నాటి ఎమ్మెల్యే హోదాను దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో ఆరోపణ

2లో

## ఏపీలో కరోనా శకం ముగిసినట్టేనా?..

గత మూడు నెలల గణాంకాలను పరిశీలిస్తే.. జూన్ 24 నుంచి సెప్టెంబర్ 25 వరకు (94 రోజులు) రాష్ట్రవ్యాప్తంగా 1,086 కరోనా నమూనాలను పరీక్షించగా, కేవలం 78 మందికి మాత్రమే వైరస్ సోకినట్లు నిర్ధారణ అయిందని మంత్రి వివరించారు. వీరిలో 74 మంది ఇప్పటికే పూర్తిగా కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. ఈ 94 రోజుల్లో ఏకంగా 66 రోజుల పాటు సున్నా కేసులు నమోదు కావడం గమనార్హం. రాష్ట్రంలో ఎక్కడా కూడా కరోనా కేసులు సమూహాలుగా (క్లస్టర్లుగా) నమోదైన దాఖలాలు లేవని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

## గుంటూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు.. నిర్వాహకురాలితో సహా ఐదుగురి అరెస్ట్

గుంటూరు నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఓ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. వాట్సాప్ ద్వారా విటులను ఆకర్షిస్తూ హైటెక్ పద్ధతిలో దందా నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసి, నిర్వాహకురాలితో సహా మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే, ఎస్‌బీ డీఎస్పీ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సీఐ పర్యవేక్షణలో పోలీసులు వ్యభిచార కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు.

## ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది.రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రేపటి నుంచి ఉద్యోగుల సమ్మె

ప్రధానంగా బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో ఉద్యోగ సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలతో చర్చలు జరిగినప్పటికీ సమ్మె నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలు ఉపసంహరించుకోలేదు.

**ప్రధాన డిమాండ్ ఐదు రోజుల పని** ప్రస్తుతం బ్యాంకులకు రెండో, నాలుగో శనివారాలు మాత్రమే సెలవులు ఉన్నాయి. మిగిలిన శనివారాల్లో బ్యాంకులు పనిచేస్తున్నాయి. అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించి వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ అంశమే ప్రస్తుతం సమ్మెకు ప్రధాన కారణంగా మారింది. ఐదు రోజుల బ్యాంకింగ్ విధానంపై 2024లో జరిగిన వేతన సవరణ ఒప్పందం సందర్భంగా అంగీకారం కుదిరిందని యూనియన్లు చెబుతున్నాయి. అయితే దీనికి తుది అమలు కోసం అవసరమైన అనుమతులు ఇంకా రావాల్సి ఉందని ప్రభుత్వం చెబుతోంది.

**పీఎల్ఐపై ప్రభుత్వం వెనక్కి** ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లలో పెర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) విధానాన్ని ఉపసంహరించుకోవడం కూడా ఉంది. అయితే ఈ అంశంపై ప్రభుత్వం పీఎల్ఐని ప్రస్తుతానికి నిలిపివేయాలని నిర్ణయించింది. దీంతో ఐదు రోజుల పని విధానమే ప్రధానంగా మిగిలిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**పాత పెన్షన్ విధానం కోరుతున్న ఉద్యోగులు** ఎన్‌పీఎస్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానానికి అవకాశం కల్పించాలన్న డిమాండ్‌ను కూడా ఉద్యోగ సంఘాలు ముందుకు తెస్తున్నాయి. పెన్షన్ అంశంపై ఉద్యోగ సంఘాలు చాలాకాలంగా తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. ఐదు రోజుల పని విధానంతో పాటు ఉద్యోగుల సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలపై కూడా చర్చలు కొనసాగుతున్నాయి.

**గ్రాహకులకు భారీగా ప్రభావం ఎక్కడంటే..**సమ్మె ప్రధానంగా బ్యాంకు శాఖల్లో ప్రత్యక్ష సేవలపై ప్రభావం చూపనుంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో కౌంటర్ సేవలు, చెక్ క్లియరెన్స్, ఉద్యోగుల సహాయం అవసరమయ్యే లావాదేవీలకు అంతరాయం కలగవచ్చు. ప్రైవేటు రంగ బ్యాంకులు ఈ సమ్మెతో అదే స్థాయిలో ప్రభావితమయ్యే అవకాశం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. సెప్టెంబర్ 30న బ్యాంకుల అర్ధవార్షిక ముగింపు కూడా ఉండటంతో ఈ సమ్మెకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. రీకన్సిలియేషన్, ప్రొవిజనింగ్, ట్రెజరీ, మార్కెట్ కార్యకలాపాలు వంటి కీలక పనులు ఆ రోజున జరుగుతాయి.

**ఏటీఎం ఛార్జీలు ఉండవు** సమ్మె నేపథ్యంలో వినియోగదారులకు కొంత ఊరట కల్పించేలా పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు ఏటీఎం లావాదేవీలపై అదనపు ఛార్జీలను తాత్కాలికంగా మినహాయించాయి. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు ఉచిత పరిమితికి మించిన ఏటీఎం లావాదేవీలపైనా ఛార్జీలు వసూలు చేయబోమని ఎస్‌బీఐతో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ తదితర బ్యాంకులు ప్రకటించాయి.

**యూపీఐ, డిజిటల్ సేవలకు ఇబ్బంది లేదు** బ్యాంకు శాఖలు ప్రభావితమైనా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు సాధారణంగానే కొనసాగనున్నాయి. యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్,

మొబైల్ బ్యాంకింగ్, యోనో వంటి డిజిటల్ సేవలను వినియోగించుకోవాలని బ్యాంకులు ఖాతాదారులకు సూచించాయి. ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు, బిజినెస్ కరస్పాండెంట్లు, కస్టమర్ సర్వీస్ పాయింట్లను కూడా ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చని సూచిస్తున్నాయి.

**ఆదివారం బ్యాంకులు తెరిచేలా చర్యలు**సమ్మెకు ముందు సెప్టెంబర్ 27 ఆదివారం రోజున ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల శాఖలు సాధారణంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. బ్యాంకింగ్ సేవలకు అంతరాయం తగ్గించేందుకు ఆర్‌బీఐ అనుమతితో శాఖలు, ఏటీఎం లింక్డ్ బ్రాంచీలు, కరెన్సీ చెస్టులు పనిచేసేలా ఏర్పాట్లు చేశారు.

**అక్టోబర్‌లో నిరవధిక సమ్మెకు హెచ్చరిక** సెప్టెంబర్ 28–30 సమ్మెతో సమస్య పరిష్కారం కాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లే ప్రతిపాదనను కూడా ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి.

ఐదు రోజుల పని విధానంపై పరిష్కారం లభించే వరకు ఆందోళన కొనసాగిస్తామని యూనియన్లు చెబుతున్నాయి.

## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు.స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యేపై చీటింగ్ కేసు..

గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌పై చీటింగ్ కేసు నమోదైంది. ఓ ఫైనాన్స్ కంపెనీని మోసం చేశారనే ఆరోపణలతో ఆయనతో పాటు ఆయన భార్య, మరో వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అప్పటికే అమ్మేసిన భూమిని రుణం కోసం తనఖా పెట్టి మోసానికి పాల్పడ్డారని ఫైనాన్స్ సంస్థ ఫిర్యాదు చేసింది.వివరాల్లోకి వెళితే, శివకుమార్ 2019లో తెనాలి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. ఏపీజే ఇంప్లెక్స్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న ఆయన భార్య అన్నాబత్తుని పుష్ప, విజయవాడకు చెందిన ఐకేఎఫ్ ఫైనాన్స్ సంస్థ నుంచి రూ.3 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ రుణానికి శివకుమార్ హామీదారుగా (గ్యారంటర్) ఉన్నారు. ఇందుకుగాను తెనాలిలోని 1,200 చదరపు గజాల స్థలాన్ని తనఖా పెట్టారు. అయితే, రుణం తీసుకున్న తర్వాత వాయిదాలు సక్రమంగా చెల్లించలేదు. దీంతో అసలు, వడ్డీలతో కలిపి బకాయి మొత్తం రూ.5 కోట్లు దాటింది. బకాయి వసూలు కోసం ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా అసలు విషయం బయటపడింది. తెనాలి మున్సిపాలిటీ రికార్డుల ప్రకారం, ఆ స్థలంలో కేవలం 700 చదరపు గజాలు మాత్రమే శివకుమార్ పేరు మీద ఉందని, మిగిలిన 500 గజాలను 2012లోనే ఇతరులకు విక్రయించారని తేలింది. అప్పటికే అమ్మేసిన భూమిని కూడా తమదిగా చూపించి, మొత్తం 1,200 గజాల స్థలాన్ని తనఖా పెట్టి మోసం చేశారని ఐకేఎఫ్ ఫైనాన్స్ లీగల్ మేనేజర్ శ్రీనివాసరావు తెనాలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాటి ఎమ్మెల్యే హోదాను దుర్వినియోగం చేసి ఈ మోసానికి పాల్పడ్డారని, రిజిస్ట్రేషన్ కార్యాలయం స్థాయిలోనూ అవకతవకలు జరిగి ఉండవచ్చని ఆయన తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అన్నాబత్తుని శివకుమార్, ఆయన భార్య పుష్ప, కంపెనీ మేనేజింగ్ పార్ట్‌నర్ తూనుగుంట్ల శ్రీనివాస్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఫైనాన్స్ కంపెనీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతామని తెనాలి వన్ టౌన్ సీఐ సీహెచ్ రాంబాబు తెలిపారు.

## ఆ రెండు పార్టీలతో నష్టమే.. ఈ నెల 30న ఆధారాలతో వస్తా: విజయసాయిరెడ్డి

రాష్ట్ర ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆయన ఆహ్వానించారు. ఇప్పటికే విజయవాడ, అనంతపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ల ద్వారా 10 ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచినట్లు ఆయన గుర్తుచేశారు. తాజాగా విశాఖ సమావేశంలో మరో 5 కొత్త ప్రతిపాదనలను ముందుకు తేనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విజయసాయి రెడ్డి తన సోషల్ మీడియా ఖాతాలో ఓ ప్రకటన విడుదల చేశారు.

## బొట్టు పెట్టించుకున్న మమ్ముట్టి.. వివాదంపై గట్టిగా బదులిచ్చిన తోటి నటుడు!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి మరోసారి జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడిగా నిలవడం తెలిసిందే. 'భ్రమయుగం' చిత్రానికి గాను గుజరాత్‌లో జరిగిన జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అయితే, ఈ వేడుకలో ఆయనకు లభించిన స్వాగతంపై సోషల్ మీడియాలో అనూహ్యంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీనికి నటుడు, దర్శకుడు హరిశ్రీ యూసుఫ్ గట్టిగా బదులిచ్చి మమ్ముట్టికి మద్దతుగా నిలిచారు. **అసలేం జరిగిందంటే..** అవార్డుల కార్యక్రమానికి హాజరైన మమ్ముట్టికి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. తెల్ల చొక్కా, క్రీమ్ ప్యాంట్‌లో ఉన్న ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, నుదుట తిలకం (బొట్టు) దిద్దారు. అనంతరం త్రివర్ణ పతాకం రంగుల్లో ఉన్న వస్త్రాన్ని (థోర్తు) ఆయన భుజంపై కప్పారు. ఈ సమయంలో మమ్ముట్టి చిరునవ్వుతో ఆతిథ్యాన్ని స్వీకరించారు.

## విజయవాడలో సచివాలయ ఉద్యోగుల ఆందోళన..

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడలో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులను పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చౌక్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై ప్రభుత్వం స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చింది.ఆదివారం ఉదయం, రాష్ట్ర నలుమూలల నుంచి సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విజయవాడలోని గాంధీ నగర్ ధర్నా చౌక్‌కు చేరుకున్నారు. ఏడేళ్లుగా సచివాలయ సిబ్బందిగా పనిచేస్తున్నా, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు, సౌకర్యాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, ధర్నా చౌక్‌కు చేరుకోకముందే పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని పలువురు ఉద్యోగులు ధర్నా చౌక్‌కు చేరుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వ వైఖరికి, పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదాలు చేశారు.

**ఉద్యోగుల ఆందోళనపై మంత్రి స్పందన** సచివాలయ ఉద్యోగుల ఆందోళనపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పందించారు. ఉద్యోగుల సంక్షేమం విషయంలో సంకీర్ణ ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు. సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కల్పించాల్సిన సౌకర్యాల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గతంలో జరగాల్సిన రెగ్యులరైజేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. త్వరలో కొత్త పీఆర్సీ కమిషన్ వేయబోతున్నామని తీపి కబురు చెప్పారు.ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వారి డిమాండ్ మేరకు నోషనల్ ఇంక్రిమెంట్ల దస్త్రం ఆర్థిక శాఖ పరిశీలనకు పంపామని వెల్లడించారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆందోళన ముసుగులో సంఘ విద్రోహ శక్తులు చొరబడి హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన లిఖితపూర్వక హామీ లభించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ హామీలు, ఉద్యోగుల డిమాండ్ల నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# జనసేనకు జవసత్వాలు- భవిష్యత్తుకు 'పవన్' బలమైన పునాదులు

నేతలను జనసేన వైపు తీసుకురావడం లక్ష్యంగా కార్యాచరణ సాగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా కొందరు యువ నేతలు జనసేన వైపు ఆసక్తి చూపుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ చేరికలకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదగాలనే లక్ష్యంతో జనసేన ముందుకు సాగుతోందని పేర్కొంటున్నాయి. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పలువురు కీలక నేతలు జనసేనలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం కొనసాగుతోంది.

**మారుతున్న రాజకీయ సమీకరణాలు**ఏపీ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న మార్పులపై తెలంగాణలోనూ చర్చ మొదలైంది. రెండు రాష్ట్రాల్లో యువతరం రాజకీయ ఆసక్తి, కొత్త నాయకత్వంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో జనసేన వైపు కూడా దృష్టి పెరిగిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.వైసీపీ నుంచి కొందరు నేతలు భవిష్యత్ రాజకీయ అవకాశాలపై ఆలోచిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పలువురు నాయకులు పార్టీ మారిన నేపథ్యంలో మరికొందరు నేతలు కూడా తమ రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పలువురు నేతలు తమ రాజకీయ భవిష్యత్‌పై సమాలోచనలు చేస్తున్నారని సమాచారం. ఇందులో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి నాగ్, మాజీ మంత్రుల కుటుంబాలకు చెందిన నేతల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి.

**జనసేన వైపు ఎందుకు మొగ్గు?** పార్టీలు మారాలని భావిస్తున్న కొందరు నేతలు జనసేన వైపు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి.. గతంలో కొన్ని పార్టీలతో ఉన్న రాజకీయ విభేదాలతో పోలిస్తే జనసేనతో తమకు ప్రత్యక్ష విభేదాలు లేకపోవడమేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.అలాగే కొన్ని జిల్లాల్లో జనసేనకు సంస్థాగతంగా విస్తరణకు అవకాశం ఉండటం కూడా కొత్త నేతలను ఆకర్షిస్తున్న అంశంగా చెబుతున్నారు. జనసేన ప్రకటించిన 100 శాతం స్ట్రయిక్ రేట్ లక్ష్యం కూడా నేతలను ఆకర్షిస్తున్న అంశాల్లో ఒకటిగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్ని స్థానాల్లో పోటీ చేశామన్న దానికంటే.. పోటీ చేసిన స్థానాల్లో విజయమే ముఖ్యమన్న పార్టీ వైఖరి కొత్తగా చేరే నాయకులకు భరోసా కల్పిస్తోందని అంటున్నారు.

**తెలంగాణలోనూ విస్తరణపై దృష్టి**జనసేనను తెలంగాణలోనూ క్షేత్రస్థాయిలో బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు పార్టీ అధిష్ఠానం చర్యలు చేపట్టినట్లు సమాచారం. పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ జాయినింగ్ కమిటీకి మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.కొత్తగా పార్టీలో చేరే వారి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కమిటీకి సూచించినట్లు సమాచారం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బాధ్యతాయుతంగా పనిచేసే వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.చేరికలకు ముందు నేతల రాజకీయ నేపథ్యం, గత కార్యకలాపాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. జనసేన సిద్ధాంతాలపై అవగాహన ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**'జెన్ జెడ్' వ్యూహంతో యువతకు ప్రాధాన్యం**

యువతను ఆకర్షించే దిశగా జనసేన ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'జెన్ జెడ్' తరం రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని ప్రోత్సహిస్తూ.. వారికి పార్టీలో ప్రాధాన్యం కల్పించేలా అధినేత పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. కేవలం పార్టీ కండువా కప్పుకోవడం కాకుండా.. కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా కొత్తగా చేరే నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.తెలంగాణలో భవిష్యత్‌లో పోటీ చేసే స్థానాలు, అభ్యర్థుల ఎంపిక విషయంలో పవన్ కల్యాణ్‌దే తుది నిర్ణయమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**నాయకత్వ లోటుపై చర్చ** కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాల్లో జనసేన బలంగా ఉన్నప్పటికీ.. ఇతర జిల్లాల్లో నాయకత్వ విస్తరణ అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరాంధ్రలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. అన్ని నియోజకవర్గాలను ప్రభావితం చేసే స్థాయి నాయకత్వం మరింత అవసరమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. రాయలసీమలోనూ పార్టీ విస్తరణకు అవకాశాలు ఉన్నప్పటికీ.. బలమైన నాయకత్వం కొరతగా ఉందనే చర్చ జరుగుతోంది. పార్టీ అధికార భాగస్వామిగా ఉన్న సమయంలో ఈ లోటును భర్తీ చేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. **చేరికలపై పవన్ కల్యాణ్ దృష్టి** జనసేనలో చేరేందుకు పలువురు నేతలు ఆసక్తి చూపుతున్నప్పటికీ.. చేరికల ప్రక్రియ ఆశించిన స్థాయిలో వేగం అందుకోవడం లేదన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అంతర్గత సమీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. చేరికల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ.. మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. టీడీపీ మిత్రపక్షంగా ఉన్న జనసేన కంటే.. చేరికల విషయంలో టీడీపీ చురుగ్గా వ్యవహరిస్తోందన్న అభిప్రా యాలు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే గోదావరి జిల్లాల్లో జనసేనకు అనుకూల వాతావరణం ఉండటంతో అక్కడ కొత్త నేతల చేరికలు సులభంగా జరుగుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు జనసేనలో చేరడం దీనికి ఉదాహరణగా పేర్కొంటున్నారు.



## పల్నాడుకు ఫీవర్!

**లోపించిన కార్యాచరణ** నేషనల్ హెల్త్ మిషన్ కింద పల్నాడు జిల్లాకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కింద, అలాగే ఐడీఎస్‌పీ (ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్) కింద ఏటా భారీగా నిధులు, మందులు, ల్యాబ్ టెస్టింగ్ కిట్లు కేటాయిస్తున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో దోమల నివారణకు చేపట్టాల్సిన ఫాగింగ్, యాంటీ–లార్వా ఆపరేషన్లు, స్ప్రేయింగ్ పనులు అనుకున్న స్థాయిలో జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ఓపీ సంఖ్య భారీగా పెరుగుతున్నా.. చాలాచోట్ల మందుల కొరత, రక్త పరీక్షల ఫలితాలు ఆలస్యం కావడం గ్రామీణులను ప్రైవేటు ఆసుపత్రుల బాట పట్టేలా చేస్తోంది. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..,.. తాగునీటిని తప్పనిసరిగా కాచి, చల్లార్చిన తర్వాతే తాగాలి. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి; పూలకుండీలు, ఎయిర్ కూలర్లు, పాత టైర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని వైద్య వర్గాలు స్పష్టం చేస్తున్నారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ఆర్ఎంపీలను ఆశ్రయించి స్టీరాయిడ్లు వాడకుండా, వెంటనే సమీప పీహెచ్‌సీ లేదా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. దోమతెరలు, దోమల నివారణ ద్రవాలను వినియోగించాలి. శరీరం పూర్తిగా కప్పబడేలా దుస్తులు ధరించాలని కోరుతున్నారు. పల్నాడు జిల్లాలో పరిస్థితి మరింత విషమించకముందే జిల్లా అధికార యంత్రాంగం, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో వెంటనే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహించి, మురుగు నిల్వలను తొలగించాలి. ప్రతి పంచాయతీ పరిధిలో ఫాగింగ్ చేపట్టడంతో పాటు నిరంతరం బ్లీచింగ్ పిచికారీ చేయాలి. ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక వైద్య శిబిరాలు (మెడికల్ క్యాంపులు) నిర్వహించి అనుమానిత రోగులకు తక్షణమే రక్త పరీక్షలు, మందులు అందించాలి. తాగునీటి సరఫరా వ్యవస్థలను అధికారులు నిరంతరం పర్యవేక్షించి నాణ్యమైన, క్లోరినేట్ చేసిన తాగునీటిని అందించడం ద్వారానే పల్నాడు ప్రజలను ఈ విషజ్వరాల మహమ్మారి నుంచి రక్షించగలుగుతారు.

## గుంటూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు.. నిర్వాహకురాలితో సహా ఐదుగురి అరెస్ట్

గుంటూరు నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఓ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. వాట్సాప్ ద్వారా విటులను ఆకర్షిస్తూ హైటెక్ పద్ధతిలో దందా నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసి, నిర్వాహకురాలితో సహా మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది

# జిల్లాలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు





**పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు**

**పర్యాటక దినోత్సవం సందర్భంగా అందరి ఆకర్షించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని కల్పించడం, పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**పర్యాటక ప్రాంతాల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయాలి : జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్**

**పర్యాటక రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు, యాగంటి, అహోబిలంలో రోప్‌వే ప్రాజెక్టులకు ప్రతిపాదనలు**

**జిల్లా పర్యాటకశాఖ అధికారి సునీల్ కన్నా**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 27(నంది పత్రిక):-** పర్యాటకం అంటే కేవలం ఒక ప్రాంతాన్ని సందర్శించడం మాత్రమే కాదని, ఆయా పర్యాటక ప్రాంతాల చరిత్ర, విశిష్టత, ప్రాధాన్యత, మతపరమైన నేపథ్యాన్ని తెలుసుకోవడం కూడా పర్యాటకంలో భాగమని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ లోని పీజీ ఆర్ ఎస్ హాలు నందు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభమైన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సునీల్ కన్నా, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి శివారెడ్డి తో కలిసి వేడుకలు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు విద్యార్థులకు, పర్యాటకులకు శుభాకాంక్షలు తెలుపుతూ. జిల్లాలోని శ్రీశైలం, మహానంది, యాగంటి తదితర ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల విశిష్టతను విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా, తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. మన ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల గురించి మరింత మందికి తెలిసేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు.పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల జిల్లాలో ఆర్థిక అభివృద్ధి తో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని కల్పించడం, పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మంచి ఆతిథ్యం అందిస్తూ, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, లఘుచిత్రాల (షార్ట్ ఫిల్మ్స్ ) తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించి విజేతలకు జాయింట్ కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు పర్యాటక ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, విశిష్టతపై కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొంటూ వారిని అభినందించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి.మాట్లాడుతూ కర్నూలు జిల్లా విభజన అనంతరం ఏర్పడిన నంద్యాల జిల్లా ఆధ్యాత్మిక, పర్యావరణ, చారిత్రకశీగా పర్యాటకానికి అనుకూలమైన అనేక ప్రాంతాలను కలిగి ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి సంబంధించి మొత్తం 28 ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గుహలు సుమారు 2.49 కిలోమీటర్ల మేర విస్తరించి, దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన సహజ గుహలుగా నిలిచాయన్నారు. జిల్లాకు ఇవి ప్రత్యేక పర్యాటక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు. బేతంచెర్ల మండలంలో ఉన్న బిల్లసర్గం గుహలు చారిత్రక, సహజ ప్రాధాన్యత కలిగిన పర్యాటక ప్రాంతం, ప్యాపిలి మండల పరిధిలో ఉన్న ఈ సహజసిద్ధమైన గుహలు పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాల్లో ఒకటిగా ఉన్నాయని అధికారులు తెలిపారు.జిల్లాలోని శ్రీశైలం, యాగంటి, మహానంది, అహోబిలం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు రాష్ట్రంలోని పర్యాటక రంగంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. శ్రీశైలం ప్రముఖ శైవ క్షేత్రంగా, యాగంటి ఉమామహేశ్వర స్వామి వారి క్షేత్రంగా, మహానంది పంచనంది క్షేత్రాలలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా, అహోబిలం నవనరసింహ క్షేత్రంగా ప్రసిద్ధి చెందాయన్నారు. అహోబిలం ప్రాంతం సాహస పర్యాటకానికి కూడా అనుకూలంగా ఉందని తెలిపారు. యాగంటి, అహోబిలంలో రోప్‌వే ప్రాజెక్టులకు ప్రతిపాదనలు శ్రీశైలంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న రోప్‌వే సౌకర్యంతో పాటు జిల్లాలోని ఇతర ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కూడా పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.యాగంటి, అహోబిలం క్షేత్రాల్లో నూతన రోప్‌వే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరంపర్యాటకం అంటే కేవలం ప్రదేశాలను సందర్శించడం మాత్రమే కాదని, ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి విశిష్టతలను తెలుసుకోవడం ద్వారా కొత్త అనుభూతులను పొందడం కూడా పర్యాటకంలో భాగమని అన్నారు. నంద్యాల జిల్లాలోని విద్యార్థులు, యువత, ప్రజలు జిల్లాలోని కనీసం ఒక పర్యాటక ప్రాంతాన్ని సందర్శించి, వాటి విశిష్టతను ఇతరులకు తెలియజేస్తూ జిల్లా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశు భ్రతను పాటిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయలసీమను ప్రపంచ ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రీల్ / వీడియో కాంటెస్ట్ ప్రకటన..

**జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి**

**కడప బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27 నంది పత్రిక** రాయలసీమ, ప్రకాశం మరియు మార్కాపురం ప్రాంతాలను భారతదేశంలోనే అత్యంత కీలకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా (ప్రపంచ ఉద్యాన కేంద్రం) అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన బృహత్తర ప్రాజెక్ట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక రీల్ / వీడియో కాంటెస్ట్‌ను ప్రారంభించిందని వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.ఈ పోటీ ద్వారా రాయలసీమ ప్రాంత అభివృద్ధి, సాగునీటి మౌలిక వసతుల కల్పన, తోటబడుల విస్తరణ మరియు రైతుల సాధికారతను ప్రతిబింబించేలా క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, విద్యార్థులు మరియు డిజిటల్ క్రియేటర్లు తమ సృజనాత్మక వీడియోలతో డిజిటల్ మాధ్యమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పోటీకి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ, 60 నుండి 90 సెకన్ల నిడివి కలిగిన వీడియోలను సెప్టెంబర్ 27వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ మధ్యాహ్నం 12:00 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు . అందిన వీడియోల నుండి అత్యుత్తమ 5 వీడియోలను సెప్టెంబర్ 30 సాయంత్రానికి ఎంపిక చేసి, అక్టోబర్ 1వ తేదీన విజేతల



పేర్లను ప్రకటిస్తారు . ఎంపికైన టాప్-5 వీడియోల క్రియేటర్లను సుమారు 50,000 మంది పాల్గొనే వైభవంగా జరిగే ప్రధాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరుగుతుందని, అలాగే వారి వీడియోలను కార్యక్రమ వేదికపై ప్రదర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. పోటీదారులు తమ వీడియోలను సోషల్ మీడియా వేదికల్లో అప్‌లోడ్ చేసే సమయంలో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ అధికారిక ఖాతా ను తప్పనిసరిగా ట్యాగ్ లేదా కొల్లాబరేట్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే వంటి అధికారిక హ్యాష్‌ట్యాగ్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ విశేషాలను వివరిస్తూ, తక్కువ వర్షపాతం మరియు కరువు పీడిత ప్రాంతంగా ఉన్న రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన సాగుకు అనుకూలమైన వాతావరణం ఆధారంగా అభివృద్ధి చేయడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దాదాపు రూ. 1,00,000 కోట్ల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్ ( ఐ హెచ్ డి పి) ద్వారా 2026 నుండి 2029 వరకు మూడు విడతల్లో 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో ఈ ప్రాజెక్ట్ అమలు కానుందని వివరించారు. దీనిద్వారా 6 లక్షల హెక్టార్లలో కొత్తగా తోటబడుల విస్తరణ జరిగి, 9.6 లక్షల మంది రైతు కుటుంబాలకు ప్రత్యక్ష మేలు కలగడమే కాకుండా 49.3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఫలితంగా రూ. 81,000 కోట్ల అదనపు ఆర్థిక ప్రయోజనం సమకూరుతుందని తెలిపారు. మామిడి, అరటి, టమోటా, దానిమ్మ, ఖర్జూరం, నిమ్మ మరియు డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటల ఉత్పత్తి, ఎగుమతులు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం భారతదేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ బౌల్‌గా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కావున డిజిటల్ క్రియేటర్లు, యువత, విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకుంటూ ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## నేడు (28వ తేదీ) పీజీఆర్ఎస్ కార్యక్రమం..!

**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 27 నంది పత్రిక:** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు డీఆర్వో మల్లికార్జునుడు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలతో హాజరై వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. అలాగే గతంలో సమర్పించిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని, పాత అర్జీలకు సంబంధించిన రసీదు ఉంటే వెంట తీసుకురావాలని సూచించారు..

## బుగ్గన పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 27** మాజీ మంత్రి, డోన్ మాజీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని డోన్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సెల్ అధ్యక్షుడు ఆదాం నేతృత్వంలో ఖమ్మం జిల్లా మధిరలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆదాం మాట్లాడుతూ వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. యువ నేత అర్జున్ అమర్నాథ్ రెడ్డి తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమానికి వృద్ధాశ్రమ నిర్వాహకులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులతో కొంతసేపు మైనార్టీ సెల్ నాయకులు ముచ్చటించి వారి ఆరోగ్యం, అవసరాల గురించి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో ఉన్నవారికి భోజనం అందించడంతో పాటు పండ్లు, తాగునీరు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవతా విలువలు మరింత బలపడతాయని నాయకులు పేర్కొన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పేదలు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలకు సహాయం అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ విద్య, వైద్యం, ఆహారం వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.



## పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27 నంది పత్రిక:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ కు చేరుతుందని అన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు..



## ప్రజాసేవకు ప్రతిరూపం కోట్ల విజయభాస్కరరెడ్డి

**ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి**



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 27** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కోట్ల విజయభాస్కరరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలో ఆయన విగ్రహానికి గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రజలకు అందించిన సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రజాసేవకు అంకితమైన మహోన్నత నాయకుడని అన్నారు. రాజకీయ జీవితంలో ఉన్నత పదవులు చేపట్టినప్పటికీ ప్రజల సమస్యల పరిష్కారానికే ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్ర, దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం కోట్ల విజయభాస్కరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఆయన చూపిన చొరవ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కోట్ల విజయభాస్కరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని డోన్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రైతులు, పేదలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు.కోట్ల విజయభాస్కరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ప్రజాసేవను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కరరెడ్డి ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేశన్న గౌడ్, లక్కసాగరం లక్ష్మి రెడ్డి, హరికిషన్, రాఘవేంద్ర గౌడ్, వలస రామకృష్ణ, శ్రీనివాస్ యాదవ్,కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కోట్ల విజయభాస్కర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపిన 'కలాం' పుస్తకాలు.. పోటీల్లో విజేతలకు బహుమతులు**



**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 27** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌లో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని విద్యార్థినులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం రచనలు, జీవిత విశేషాలకు సంబంధించిన పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. విద్యార్థినుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, లక్ష్యసాధన పట్ల పట్టుదల, క్రమశిక్షణ, శ్రమ వంటి విలువలను అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జీవితం, ఆయన ఆలోచనలు, దేశాభివృద్ధిపై ఆయనకు ఉన్న దృక్పథం విద్యార్థులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కలాం పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థినుల్లో జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి సేవలను స్మరించుకుంటూ విద్యార్థుల అభ్యున్నతికి, సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థినులను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టీ.ఈ. రాఘవేంద్ర గౌడ్, క్లస్టర్7 ఇన్‌చార్జి ఎం. లోకనాథరావు, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డే వీరాంజనేయులు, యూనిట్ కన్వీనర్ ప్రకాష్ గౌడ్, బూత్ కన్వీనర్లు కుమార్, పానీపూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, అర్జున్ అమర్నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

**విద్యార్థులకు ఆర్‌ఓ వాటర్ ప్లాంట్.. ఆసుపత్రి రోగులకు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ**

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 27** మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆయన కుమారుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం డోన్ పట్టణంలో జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు ఘనంగా నిర్వహించారు. డోన్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుగ్గన కుటుంబం ఆధ్వర్యంలోని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో సుమారు రూ.2 లక్షల విలువైన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి పాఠశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. అలాగే డోన్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కాశీం కుమార్తె నిఖాకు హాజరైన సుబ్బారెడ్డి



**డోన్ : సెప్టెంబర్ 27 (నంది పత్రిక)** డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం డ్రైవర్ కాశీం కుమార్తె నిఖా వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌ఎస్‌డీసీ) చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, మన్నె చిన్న నాగిరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి: సీపీఎం




**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 27** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించి, ఆయనపై చట్టపరమైన విచారణ జరిపించాలని కోరారు. ఈ డిమాండ్లతో ఆదివారం డోన్‌లోని బేతంచెర్ల సర్కిల్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ూ×=లో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించినట్లయితే వాటిపై సమగ్ర విచారణ జరిపి, వారి ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ఎన్నికల సంఘం స్వతంత్రతను బలోపేతం చేయాలని అన్నారు. ఇటీవల సీఈసీ నేతృత్వంలోని ఎన్నికల సంఘం వ్యవహారాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషి 10 నెలల వ్యవధిలో కనీసం 14 సార్లు లిఖితపూర్వక అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. అయితే ూ×= సహా కీలక నిర్ణయాలన్నీ ముగ్గురు కమిషనర్ల ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కీ శ్రీకాంత్, రామాంజనేయులు, నాయకులు చిన్న రహిమాన్, శివరాం, షేమిమ్ బేగం, నక్కీ హరి తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరంలో టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు.

**నంది ప్రతినిధి, 27 కడప జిల్లా.** కడప నగరంలోని 32 మరియు 34 డివిజన్లో టిడిపి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి.

మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్బాషా ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి..

## విజయవంతంగా 72వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 27 ( నంది పత్రిక )** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ మౌలాలి రెడ్డి , చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 72వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తనకు జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తల్లిదండ్రుల రుణం తీర్చుకుంటున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 72వ మెగా వైద్య శిబిరంలో 1200మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.



## విశ్వనగర్ చామకాలువ పై బ్రిడ్జి నిర్మాణం .

### శ్రీరామ థియేటర్ నుండి విశ్వనగర్ వరకు సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 27 ( నంది పత్రిక )** నంద్యాల లో 4 కోట్ల రూపాయలతో విశ్వనగర్ చామకాలువ పై బ్రిడ్జి నిర్మాణ మరియు శ్రీరామ థియేటర్ పక్కన నుండి విశ్వనగర్ వరకు నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంటు రోడ్డు పనులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు . శ్రీరామ థియేటర్ పక్కన నుండి విశ్వనగర్ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నూతన సిమెంటు రోడ్డుతో పాటు చామకాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ వంతెన మరియు రోడ్డు నిర్మాణం పూర్తయితే విశ్వనగర్ పరిసర ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది, ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయని అన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి 17వ వార్డు (విశ్వనగర్) తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఎం. రామ మద్దయ్య , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, కళ్యాణ్ , చలం బాబు, శివ శంకర్ యాదవ్ , తిమ్మయ్య , జెపి , వడ్డె జనార్ధన్ , మంజుల సుబ్బరాయుడు , మిద్దె ఉసేని , గోసుల నాగేశ్వరరావు, కండే శ్యాంసుందర్ లాల్, రామలింగారెడ్డి, రాము మరియు మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు



## దివ్యాంగుల పెంఛన్లు బ్యాంకులలో వేయడం విరమించుకోవాలి.

### స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పి.మద్దిలేటి.



**బేతం చెర్ల సెప్టెంబర్ 27 ( నందిపత్రిక ).** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం. పెంఛన్ల సొమ్ము రెండు భాగాల చెల్లింపు విధానం విరామించు కోవాలని,బేతంచెర్ల స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటి కార్య దర్శి బి. రాముడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మని,ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు పీట్ల మద్దిలేటి మాట్లాడుతూ మంచానికి పరిమితము అయిన వారు, మానసిక దివ్యాంగులు,పోలియోతో భూమి మీద ప్రాకుతూ వారికీ ఎంతో ఇబ్బందులకు గురిచేయడం తగదు. కావున దివ్యాంగులు, వృద్దులు నగదు తీసుకునేందుకు బ్యాంకు క్యూలో నిలబడ లేక అనేక ఇబ్బందులు పడతున్నారని అన్నారు. కనుక రాష్ట్ర కూటమి ప్రభుత్వం గతంలో లాగానే పింఛన్లు నగదు మొత్తం ఒకేసారి ఇంటి దగ్గరే ఇవ్వాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అలాగే ఆర్పిడబ్ల్యూడి ఆక్ట్- 2016 ది వ్యాంగుల చట్టాన్ని కేంద్రం ప్రభుత్వం ఆమలు చేయండి అని,ఇటు హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా గాని,రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని ఆమలు చేయక పోవడం చాలా బాధాకరం అని తెలిపారు.దయచేసి కూటమి ప్రభుత్వం కనీసం దివ్యాంగుల పట్ల సానుభూతి చూపడం కాదు. దివ్యాంగుల మీద మానవతా దృక్పథంతో ఆలోచన చేయడం లేదు. కనుక మా హక్కులను ఆమలు చేయండి అని రాష్ట్ర ప్రభుత్వం మనవి చేస్తున్నాము అని తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ జయకృష్ణ

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27 నంది పత్రిక** నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 28 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# నంద్యాలలో ఘనంగా టిడ్కో గృహ ప్రవేశ మహోత్సవం







**560 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ**

**డిసెంబర్ 2026 నాటికి మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేసి అందజేస్తాం**

**మినీ టౌన్‌షిప్ తరహాలో గేటెడ్ కమ్యూనిటీ వసతులు**

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 27 ( నంది పత్రిక )**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నంద్యాల పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఎ.పి.టిడ్కో - పి.యం.ఎ.వై (అర్బన్) ఎన్.టి.ఆర్ నగర్ గృహ ప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. నంద్యాల పట్టణంలోని ఎస్.ఆర్.బి.సి కాలనీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 560 మంది లబ్ధిదారులకు నూతన గృహాల తాళాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, ఇంచార్జి కలెక్టర్ సూరజ్ ధనంజయ్ గనోర్ అందజేశారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సొంత ఇల్లు లేని పేద కుటుంబం ఉండకూడదన్నదే ప్రభుత్వ ముఖ్య సంకల్పమని తెలిపారు . అర్హత కలిగిన ప్రతి నిరుపేదకూ పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని కాపాడతామని తెలిపారు. కుల, మత, రాజకీయ వర్గాలకు అతీతంగా, పూర్తి నిష్పక్షపాతంగా సచివాలయాల ద్వారా సర్వే నిర్వహించి, సోషల్ ఆడిట్ పూర్తి చేసి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా నిరుపేదలపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా ఉండాలని, రూ.6.55 లక్షల విలువైన 300 చదరపు అడుగుల ఇంటిని కేవలం రూపాయికే (రూ.1/-) అందిస్తున్నామని చెప్పారు. అలాగే 365, 430 చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు చెల్లించాల్సిన ముందస్తు వాటా మొత్తంలో 50 శాతం రాయితీ కల్పించి పేదలకు అండగా నిలిచామన్నారు. లబ్ధిదారులకు ఉచితంగా స్థలాన్ని ఇవ్వడమే కాకుండా, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా ప్రభుత్వమే భరిస్తూ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తున్నామని తెలిపారు. వివిధ కారణాల వల్ల గతంలో ఇళ్లు రాని లబ్ధిదారులకు వారు చెల్లించిన వాటా సొమ్మును నేరుగా వారి ఖాతాల్లోకే రీఫండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ రోజు ఎస్.ఆర్.బి.సి లేఅవుట్‌లో 560 మంది లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల తాళాలు అందజేశామని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలను సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి డిసెంబర్ 2026 నాటికి లబ్ధిదారులందరికీ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ గృహ సముదాయాలు కేవలం ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, రూ.56.91 కోట్ల వ్యయంతో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, ఎస్టీపీతో పాటు పాఠశాలలు, ఆసుపత్రి, పార్కులు, నైపుణ్యాభివృద్ధి కేంద్రం వంటి ఆధునిక వసతులతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ మినీ టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దామని మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఈ పక్కా ఇళ్లు లబ్ధిదారుల కుటుంబాలకు, వారి భావితరాలకు గర్వకారణంగా నిలుస్తాయని అన్నారు . అనంతరం లబ్ధిదారులకు టిడ్కో ఇంటి తాళాలను అందజేశారు అలాగే లబ్ధిదారులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, 38 వ వార్డు ఇంచార్జీ తాటికొండ బుగ్గరాముడు, తాటికొండ మహేష్ బాబు, కుమ్మరి కోటీశ్వరుడు, కల్కి రాఘవేంద్ర, మల్లయ్య, జిల్లెల్ల శ్రీరాములు, విశ్వనాథ్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు, మెప్మా పీడి వెంకట దాస్, విజయ గౌరీ,సౌభాగ్య,పద్మ, జోష్ణ,వహిదా మరాఠీ సూరి,ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గోవింద నాయుడు,కొమ్ము శ్రీహరి, జైలాన్ మరియు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడ్కో అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సొంతింటి లబ్ధి పొందిన నిరుపేదలు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.









# పేద,మధ్య తరగతి విద్యార్థుల కోసమే.
# రావూస్ కళాశాలలో తక్కువ ఫీజులు.





## 1996బి98 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 27 ( నంది పత్రిక )** పేద,మధ్య తరగతి కి విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని రావూస్ కళాశాలలో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని రావూస్ విద్యా సంస్థల చైర్మెన్ ఏ.ఎం.వి.అప్పారావు పేర్కొన్నారు.స్థానిక శ్రీనివాస నగర్ లోని రావూస్ జూనియర్ కళాశాలలో సి.ఈ.సి,హెచ్.ఈ.సి. 1996బి98 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఏ.ఎం.వి. అప్పారావు, మెయిన్ క్యాంప్స్ ప్రిన్సిపల్ రొడ్డ సుంకయ్య 96-98 బ్యాచ్ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఏఎంవి అప్పారావు గారు మాట్లాడుతూ మీరందరూ రావుస్ కళాశాలలో విద్యనభ్యసించి ప్రయోజకులు అయినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని, 1992లో కళాశాలను ప్రారంభించిన రోజు ఏ ఉద్దేశ్యముతో నెలకొల్పానో అలాగనే ఇప్పటికీ పేద విద్యార్థులకు ,మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే ఫీజులతో కళాశాలను నడుపుతున్నానని అన్నారు. కళాశాల లో ప్రతి విద్యార్థికి విద్యార్థుల చదువు కు ఆ నుగుణంగా జి.ఈ.ఈ. ,నీట్, ఎంపాక్ట్ కోచింగ్ ఇస్తూ వందల మంది విద్యార్థులను డాక్టర్ల గాను, వేల సంఖ్యలలో ఇంజనీర్లు గాను, లాయర్ల గాను, ఉపాధ్యాయులు గాను, అన్ని రకాల రంగాలలో అన్ని దేశాలలో రావుస్ విద్యార్థులు ఉండడము గర్వకారణమని తెలిపారు. అలాగే గత స్మృతులను గుర్తు చేసుకుంటూ కొంతమంది విద్యార్థులు మాకు మంచి విద్యను అందించారు. క్రమశిక్షణ నేర్పారు, అందుకు మేమ ప్రయోజకులైనము అని తెలిపారు. ఎల్లప్పుడూ మీకు మేము రుణపడి ఉంటాం అని చైర్మన్ కు తెలిపారు. డబ్బు లేక ఎందరో విద్యకు దూరం అవుతున్న విషయాన్ని గమనించి తక్కువ ఫీజులు తీసుకోవటం వల్ల విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు అయ్యారని అన్నారు.మంచి ప్రయోజకులై ఇలా కార్యక్రమం ఏర్పాటుచేసి చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా, స్నేహితులను మరచిపోకుండా గత స్మృతులను ఇలా పంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.చదువు తోనే ఏదైనా సాధించవచ్చన్నారు.చదువు ఉంటే సంస్కారం,ఆర్థిక ఇబ్బందులు ఉండవని అన్నారు.కార్యక్రమం అనంతరము పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమం, ప్రస్తుతం కళాశాలలో ఉన్న ప్రిన్సిప ల్స్ కు, అధ్యాపకులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ క్యాంప్ స్ ప్రిన్సిపల్ రొడ్డ సుంకయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత మీరు పూర్వ విద్యార్థులుగా ఇక్కడ కలవడం సంతోషమని, మీరు పూర్వ విద్యార్థులు కాదు అపూర్వ విద్యార్థులని ఇతరులకు మార్గదర్శకులని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జనార్దన్ రావు, చెన్నారెడ్డి, బాలయ్య మరియు పూర్వ విద్యార్థులు కరిముల్లా రమేష్ జనార్ధన్ మధు తదితరులు పాల్గొన్నారు .

## నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో
## వైసీపీకి భారీ షాక్

**వైసీపీని వీడి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్ మహమ్మద్, ప్రముఖ బంగారు వ్యాపారవేత్త రాజమత్ మన్సూర్ వలి మరియు మరో 300ల ముస్లిం కుటుంబాలు,**





**నంది పత్రిక ఆత్మకూరు..:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో నంద్యాల టర్నింగ్ నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి కి భారీ ర్యాలీతో మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహమ్మద్ ఇంటి వరకు ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు, సీఎం చంద్రబాబు, ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమంకు ఆకర్షితులై పార్టీలో చేరికఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీలో దాదాపు గా 10000 గృహాలకు ఇంటింటి కీ మంచినీటి కుళాయిలు రోడ్లు చేపడుతున్న అభివృద్ధికి తాము మద్దత్తు తెలపాలనే సంకల్పంతో టీడీపీలో చేరిక వీరందరికీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి కండువా చేసి సాధనంగా ఆహ్వానం తెలియజేయడం జరిగింది టిడిపిలో చేరినటువంటి బంగారు వ్యాపారస్తులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గజమాలతో స్వాగతం తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోవిందరెడ్డి రంగాల శివరాం రెడ్డి యుగంధర్ రెడ్డి శివ ప్రసాద్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు సొసైటీ చైర్మన్ షాబుద్దీన్ టిడిపి మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు



## రాజా రామమోహన్ రాయ్‌కు ఘన నివాళులు



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 27:** వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట బస్టాండ్ కూడలిలో సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో రాజా రామమోహన్ రాయ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సతి ఆచార నిర్మూలన, మహిళల హక్కులు, విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం రాజా రామమోహన్ రాయ్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బ్రహ్మ సమాజం స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, మహబూబ్ బాషా, బొమ్మలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి బ్యాంకులు బంద్.. నిలిచిపోయే సేవలు ఏమిటి? కొనసాగేవి ఏవి?

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు ఇది ముఖ్యమైన సమాచారం. 'యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగుతున్నాయి. సెప్టెంబర్ 28 (సోమవారం) నుంచి సెప్టెంబర్ 30 (బుధవారం) వరకు ఈ సమ్మె జరగనుంది. దీంతో బ్యాంకు బ్రాంచులలో అందించే పలు కీలక సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది

## కడపలో వైసీపీలోకి 120 కుటుంబాలు



కడప నగరంలోని 32, 34వ డివిజన్లలో టీడీపీకి చెందిన 120 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్ భాష ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ పథకాలు అందాయని, ప్రస్తుత ప్రభుత్వంలో పెన్షన్లు, రేషన్ సరుకుల పంపిణీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఎమ్మెల్యే మాధవి, టీడీపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని తెలిపారు. వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.

## కడపలో సీపీఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

**సెప్టెంబర్ 28న భారీ ర్యాలీ, కళాక్షేత్రంలో బహిరంగ సభ**

**ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా**



**కడప, సెప్టెంబర్ 27:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత బలోపేతం చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ప్లీనరీ సమావేశాలను కడప నగరంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు.

**సెప్టెంబర్ 28న భారీ ర్యాలీ కళాక్షేత్రంలో బహిరంగ సభ**

ప్లీనరీ సమావేశాల్లో భాగంగా సెప్టెంబర్ 28న ఉదయం 10 గంటలకు కడప కోటిరెడ్డి సర్కిల్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్, 7 రోడ్స్, గోకుల్ లాడ్జ్ మీదుగా కడప కళాక్షేత్రం వరకు కొనసాగుతుందన్నారు అనంతరం కళాక్షేత్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో సీపీఐ జాతీయ నాయకులు కె.రామకృష్ణ, పల్లా వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని వెల్లడించారు.

**ప్రజా సమస్యలపై పోరాటాలకు దిశానిర్దేశం** దేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులు మరియు కార్మికుల సమస్యలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య హక్కులు వంటి అంశాలపై ప్లీనరీలో చర్చించనున్నట్లు వారు తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాలపై ప్లీనరీలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు.ప్లీనరీని జయప్రదం చేయాలికడపలో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలకు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల హక్కుల పరిరక్షణ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే పోరాటాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా నాయకులు నాగ సుబ్బారెడ్డి,వెంకటశివా, వేణుగోపాల్ బాదుళ్ల,విజయలక్ష్మి, మద్దిలేటి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రబీ సీజన్ కు రైతులకు విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలి.




**బేతంచెర్ల సెప్టెంబర్ 27 ( నంది పత్రిక ).** ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాలు కురవక వేసిన పంటల న్నియూ ఎండి పోయాయి. రబీ సీజన్ ప్రారంభమయ్యింది.శనగ, మినుములు,మొక్కజొన్న, జొన్న,కొర్ర,కంది తదితర విత్తనాలను ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఇవ్వాలని ఎపి.రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి డిమాండ్ చేసింది. ఆదివారం రైతు సంఘం అధ్యక్షులు సి.మద్దిలేటీ స్వామి అధ్యక్షతన అంబాపురం, ఆర్ఎస్. రంగాపురం గ్రామాల రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు,మండల కార్యదర్శి పి రామ మోహన్ లు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో, ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పంటలన్నియూ ఎండి పోయాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రభుత్వ సహకారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈ నేపథ్యంలో గత వారం క్రితం, నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాల వల్ల, ఆరుతడి పంటలు సాగు చేసు కోవడానికి, మంచి అదును ఏర్పడింది.కావున రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా,వెంటనే రైతాంగానికి అవసరమైన ఆరుతడి పంటల విత్తనాలు శనగలు, మినుములు, కొర్రలు, మొక్కజొన్నలు, జొన్నలు,కంది మొదలుగు విత్తనాలను ఉచితంగా రైతులకు వెంటనే సరఫరా చేసి ,రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నీలి కిష్టన్న, రైతులు మధు సూదన్, అనీల్,ఎల్ల కేశవులు,వెంకట సుబ్బయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నదేవలాపురం గ్రామస్తుడు
# బ్లడ్ క్యాన్సర్ కు గురైన డిగ్రీ విద్యార్థి




## దాతల సహాయం కోసం ఎదురుచూపులు

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 27:** ఉన్నత చదువులు చదివి జీవితంలో ఏదో సాధించాలన్న తపనతో ఉన్న ఓ డిగ్రీ విద్యార్థి ఊహించని విధంగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధికి గురై ఆస్పత్రి పాలయ్యాడు. ప్రస్తుతం చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ పేద విద్యార్థి కుటుంబం దాతల సహాయం కోసం అర్థిస్తూ ఉంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవులాపురం గ్రామానికి చెందిన అడ్డాకుల రామయ్య అనే నిరుపేద వ్యవసాయ కూలీకి ముగ్గురు కొడుకులు కాగా కార్తీక్ (18) రెండవ సంతానం. 2024బి26 సంవత్సరంలో బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్లో బీకాం విద్యను అభ్యసించాడు. అప్పటికే అనారోగ్యంతో ఉన్న కార్తీక్ కు తాను బ్లడ్ క్యాన్సర్ కు గురి అవుతున్నానన్న విషయం గుర్తించలేకపోయాడు. కొడుకు అనారోగ్య పరిస్థితిని చూసి తండ్రి రామయ్య నంద్యాల కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయిస్తూ వచ్చాడు. రక్త కణాలు తక్కువగా ఉన్నాయని గతంలో రెండు సార్లు కార్తీకు రక్తం ఎక్కించారు. ఇలాంటి పరిస్థితులలోని నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం విద్యను అభ్యసించేందుకు కాలేజీలో చేరాడు. అయినప్పటికీ అనారోగ్య పరిస్థితులు కార్తీక్ ను వెంటాడుతూనే ఉన్నాయి. వారం రోజుల క్రితం మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో కార్తీక్ ను చికిత్స నిమిత్తమై తీసుకొని వెళ్లారు. అక్కడి వైద్యులు కార్తీకుని పరిశీలించిన అనంతరం, బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లుగా ఉన్నాయి, మీరు వెంటనే చెన్నై కి వెళ్ళమని వైద్యులు సలహా ఇచ్చారు. అక్కడ వెళ్లిన తర్వాత కార్తీక్ కు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం బ్లడ్ క్యాన్సర్ కు గురైనట్టుగా నిర్ధారించారు. ప్రస్తుతం నాలుగు రోజుల నుండి చెన్నై ఆసుపత్రిలో కార్తీక్ చికిత్స పొందుతున్నాడు. ఆయుష్మాన్ భవ ద్వారా కార్తీక్ కు అక్కడి వైద్యులు చికిత్స నిర్వహిస్తున్నారు. రెక్కడితే గాని డొక్కనిండని పరిస్థితులలో కార్తీక్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ ఉంది. కొడుకు పరిస్థితి చూసి తండ్రి రామయ్య బోరున విలపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాతల సహాయం కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తూ ఉంది. పై ఫోటోలో ఉన్న నంబర్ కు దాతలు సహాయం చేయాలని ఆ కుటుంబం దీనంగా అర్థిస్తూ ఉంది.

**ఫైట్ ఫర్ కార్తీక్** : చెన్నై ఆస్పత్రిలో బ్లడ్ క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతున్న కార్తీక్ కుటుంబాన్ని ఆదుకునేందుకు లిఫైట్ ఫర్ కార్తీక్‌లిఅనే నినాదాన్ని ముందుకు తెస్తున్నారు. బండి ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న ప్రసాద్ కార్తీక్ ఆరోగ్య పరిస్థితులపై స్పందించారు. కార్తీక్ తమ కళాశాల నుండి వెళ్లిపోయి ఇతర కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పటికీ కార్తీక్ పరిస్థితులపై లెక్చరర్ ప్రసాద్ మానవత్వాన్ని చూపుతున్నారు. కార్తీక్ కళాశాలలో చదువుతున్న సమయంలో చురుకైన విద్యార్థి అని, కార్తీక్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు తమ వంతు మానవ ప్రయత్నం చేస్తున్నామని లెక్చరర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ విషయంపై కార్తీక్ తో పాటు చదివిన తోటి విద్యార్థులను సమైక్యపరిచి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసే ప్రయత్నాలు చేస్తున్నారు. కార్తీక్ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటి ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు తమ వంతు చేయూతనందించాలని లెక్చరర్ ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి ఆదర్శం

**సాదుల పవన్ కుమార్**



**నంగునూరు, సెప్టెంబర్ 27** నంగునూర్ మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నాయకులు, పద్మశాలి సమాజ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశ సేవ చేసిన ఆయన.. అనంతరం తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి రామలింగం, సాదుల చంద్రశేఖర్, దాసరి రవి, కారపురి శ్రీనివాస్, బింగి రవీందర్, బొజ్జ మహేష్, ఆనందాస్ విష్ణుమూర్తి, దాసరి మల్లేశం, కారంపూరి రామచంద్రం, ఆరగొండ శశి, పోతన వినోద్, దికొండ భాను, దాసరి వినయ్, దాసరి శేఖర్, వేముల ప్రశాంత్, గాజర్ల సిద్దు, దాసరి నవీన్ పాల్గొన్నారు.

# భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కేంద్రంలో సిపిఎం, సిపిఐ, ఎస్ యు సి ఐ, సి పి ఎం ఎల్ న్యూ డెమొక్రసీ మొదలగు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిపిఎం. సిపిఐ పార్టీల నగర కార్యదర్శులు టి.రాముడు. పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని. ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని. సార్ ను రద్దు చేయాలని కోరుతూ నిరసన ఆందోళన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ. సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప. ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి నాగన్న. సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు వెంకటస్వామి మాట్లాడుతూ భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ఆర్ఎస్ఎస్ బిజెపి కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించి ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల వల్ల 13 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయారని అన్నారు, భారత రాజ్యాంగం ఎన్నికల కమిషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది దాని విధి విధానాలను రూపొందించింది పాలక పార్టీలు అన్ని వ్యవస్థలను తమ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నట్లే ఎన్నికల వ్యవస్థను కూడా అనేక సందర్భాల్లో దుర్వినియోగం చేశారని విమర్శించారు, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ సార్ పేరుతో బిజెపి జేబు సమస్త గా మారి అక్రమాలకు పాల్పడడం ఓట్ చోరీకి పాల్పడుతూ భారత రాజ్యాంగనికి విరుద్ధమని అన్నారు తక్షణమే భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, సర్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ డిమాండ్ పై దేశవ్యాప్తంగా అక్టోబర్ 2వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలందరూ ఈ పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అంజిబాబు. ఎండి ఆనంద్ బాబు. నగర కార్యదర్శి ఎం, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు విజయ్, నగేష్, గురు శేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్, సాయి బాబా, కే, సుధాకరప్ప, ఎస్ఎండి, షరీఫ్, అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, ఎం, భాస్కర్, జి. ఏసు సి, శేషాద్రి. నాగరాజు, రామకృష్ణ, జయమ్మ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ సిపిఐ, నగర నాయకులు చంద్రశేఖర్, బిసన్న భద్ర కుమార్ కుమార్ అశోక్ జిల్లా కార్యదర్శి రంగస్వామి మరియు సిపిఐ కార్యకర్తలు ఎస్ యు సి ఐ జిల్లా నాయకులు హరీష్ నాగరాజు, సిపియం, సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ ఎస్ యూసిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రేపు నగరపాలకలో అర్జీల స్వీకరణ

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత తదితర సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు రాలేని పౌరులు 7422992299 నంబర్‌కు కాల్ చేయడం లేదా వాట్సాప్ సందేశం ద్వారా తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# కురువల సమస్యలపై స్పందించని ప్రజాప్రతినిధుల ఇళ్లు ముట్టడిస్తాం

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**కర్నూలు సిటీ నందిపత్రిక** మదాసి కురువ / మదారి కురువ,కురువ కులస్తుల హక్కులు,రాజకీయ భవిష్యత్తుపై నేడు కల్లూరు బీరప్పస్వామీ దేవాలయములో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కుల సంఘాల మదాసి కురువ, మదారి కురువ ఏస్సీ హక్కుల పోరాట సమితి. రాష్ట్ర అధ్యక్షులు మదాసి కురువ సుంకన్న, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవి కుమార్ కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు పుల్లన్న, కర్నూలు జిల్లా కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు,మదాసి కురువ, మదారి కురువ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున,ఆంధ్రప్రదేశ్ మదారి కురువ, మదాసి కురువ ఏస్సీ సంక్షేమ సంఘం.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోల శివలింగం

**కురువ యువజన సంఘం.** పర్ల బుక్కల మహానంది మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మదాసికురువ మదారికురువ కులస్తులకు వారి కుల సర్టిఫికేట్లను ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం మా సమస్యలపై స్పందించని ప్రజాప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలో పర్యటించిన అన్ని నియోజకవర్గాల్లో మదాసి కురువ,మదారికురువలకు కుల ధృవికరణ పత్రాలు ఇస్తామని ప్రకటనచేసారని గెలిచాక హామీని మరిచారని అన్నారు వారు మాట్లాడుతూమా డిమాండ్స్గతంలో మదాసి కురువ, మదారి కురువ లకు మదాసి, మదారి తొలగించి, కురువ బీసీ అని కుల పత్రాలు తప్పు గా జారీ చేసిన వారికి వెంటనే మదాసి కురువ, మదారి కురువ కుల పత్రాలు జారీ చేసేలా జీవో ఇవ్వాలి.రాబోవు స్థానిక సంస్థ ల ఎన్నికలలో అధిక జనాభా కలిగి రాజకీయం గా వెనుకబడిన మాకు కర్నూలు నగర మేయర్, జిల్లా జడ్పీ చైర్మన్ పదవులు ఇవ్వాలి.40 సంవత్సరాలు దాటినా గొర్రెల కాపరులకు సంచార వృత్తి ని దృష్టిలో పెట్టుకొని పెన్షన్ ఇవ్వాలి. భీరప్ప గుడి (గుడికట్ల ) పూజారులకు, గొరవయ్యలకు, మరియుదాసర్లకు దూప, దీప, నైవేద్యం పథకం కింద గౌరవ వేతనం ఇవ్వాలి. భీరప్ప డోలు కళాకారుల కు, సోదర డప్పు కళాకారులకు ఇచ్చినట్లే పెన్షన్ ఇవ్వాలి.గొంగడి(జాడి ) నేసే మా కులస్తుల కు చేనేత పెన్షన్ ఇవ్వాలి.రాష్ట్ర వ్యాప్తంగా వున్న మా కులస్తులను దృష్టిలో ఉంచుకొని నామినేటెడ్ ఏమ్మెల్సీ పదవి ఇవ్వాలి. మా కుల వృత్తి అయిన గొర్రెలు /మేకల పెంపకానికి అనువుగా ప్రతి గ్రామం లో 5 ఎకరాల స్థలం కేటాయించి, (మేత, నీరు, షెడ్ ) అన్ని రకాల సదుపాయాలు కల్పించాలి. గత ప్రభుత్వంలో తెలంగాణలో ఇచ్చిన విధంగా కురువలకు గొర్రెల యూనిట్లను ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు నగరి నాగభూషణం,జిల్లా అధ్యక్షులు నేనికి రామకృష్ణ, బొంబాయ్ సుధాకర్, కురువ వేంకటగిరి, కురువ శివన్న, కురువ రమేష్,దివాకర్, శివ ప్రసాద్, లుకరాజు, నాగ మద్దయ్య, జెల్లి మధు, దస్తగిరి,వెంకటేశ్వర్లు, గవ్వల నాగరాజు, భీమన్న, పాల్గొన్నారు.



# నీతి, నిజాయితీకి నిలువుటద్దం కోట్ల విజయభాస్కర రెడ్డి



**కర్నూలు సిటీ నందిపత్రిక** నీతి, నిజాయితీకి నిలువుటద్దం స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి ని సిటి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా జిలాని భాష మాట్లాడుతూ కోట్ల విజయ భాస్కర రెడ్డి జిల్లాపరిషత్ చైర్మన్ గా, శాసన సభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, రెండు పర్యాయాలు ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా పనిచేసిన మహానేత అని నీతి నిజాయితీకి నిలువుటద్దం కోట్ల విజయభాస్కర రెడ్డి అని విలువలకు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి రాజకీయం చేశాడని" జిలానీ భాష అభిప్రాయ పడ్డారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు యం సుధాకర్ బాబు మాట్లాడుతూ అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ని మీ మంత్రివర్గంలో నిజాయితీ గల మంత్రులు ఉన్నారా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు రాజీవ్ గాంధీ సమాధానమిస్తు అవును మా మంత్రివర్గంలో కోట్ల విజయభాస్కరెడ్డి లాంటి నిజాయితీ పరులున్నారని చెప్పడం ఆయనకు కోట్ల మీద ఉన్న నమ్మకం ఎలాంటిదో అర్థమవుతోందని కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే పేద ప్రజలకు కిలో రెండు రూపాయలకు బియ్యం పంపిణీ చేసిన ఘనత ఆయనదేనని, ఢిల్లీ రాజకీయాలను శాసించిన ఘనత, కర్నూలు జిల్లా పేరును ఢిల్లీ స్థాయిలో నిలిపిన ఘనత స్వర్గీయ కోట్ల విజయ భాస్కర రెడ్డి కే దక్కుతుందని ఆయన సేవలను సుధాకర్ బాబు కొనియాడారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు స్థానిక హంద్రీ నది ఒడ్డున గల కిసాన్ ఘాట్ నందలి స్వర్గీయ కోట్ల విజయ భాస్కర రెడ్డి సమాధిని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయ భాస్కర రెడ్డి కాంస్య విగ్రహమునకు మరియు పార్టీ కార్యాలయంలో చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యం సుధాకర్ బాబు, కోఆర్డినేటర్లు ఎం కాసిం వలి, అనంతరత్నం మాదిగ, ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి యం సుంకన్న, కర్నూలు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ అలీఖాన్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు రియాజుద్దీన్, జోసఫ్ నోయెల్, వార్డు ఇన్చార్జీలు షేక్ షబ్బీర్, జావీద్, హుస్సేన్ రంగ స్వామి నాగన్న వెంకటేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో ఉన్న ట్రాన్స్ఫారంను వేరేచోట ఏర్పాటు చేయండి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 27 . (నంది పత్రిక ):**స్థానిక నంద్యాల పట్టణంలో ఉన్న వైఎస్ఆర్ నగర్ లో బుడగ జంగాల కాలనీ వద్ద ఉన్నటువంటి ట్రాన్స్ఫారంను అక్కడి నుండి తీసి వేరే చోట ఏర్పాటు చేయాలని ఏరియా ప్రజలతో డివైఎఫ్ఐ నాయకులు కలిసి ట్రాన్స్ఫారం చూపిస్తూ నిరసన చేయడం జరిగింది.వైయస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో ఉన్న ట్రాన్స్ఫారం వలన అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలకు గురవుతున్నారని నంద్యాల జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది .స్పందించి అక్కడి నుండి ఆ ట్రాన్స్ఫర్ ని తొలగించి వేరే చోట ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పడం కూడా జరిగింది.అయితే విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో ఆ ట్రాన్స్ఫారం వలన ఒక మహిళ కరెంట్ షాక్ కొట్టి చనిపోవడం కూడా జరిగింది. అదే విధంగా ఒక యువకునికి షాక్ కొట్టడం వలన తీవ్రమైన దెబ్బలు తగలడం నెల రోజులు మంచం పైనే ఉండడం కూడా అక్కడ జరిగింది. ఈరోజు విద్యుత్ శాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీగా వారిని ప్రశ్నిస్తున్నామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ అన్నారు. అక్కడి ప్రజలు విద్యుత్ శాఖ అధికారులు అడుగుతే దానికి సంబంధించిన ఎస్టిమేషన్ వేసి మేము పైకి పంపించాము అని చెబితే అక్కడున్న నాయకులు వెళ్లి ఇది సార్ పరిస్థితి అని అడిగితే ట్రాన్స్ఫారానికి ఎస్టిమేషన్ వేసాము. కానీ ఆ డబ్బులు ఎవరు కడతారు మీరు కడతారా అంటూ వారిని అడగడంతో వారు అక్కడి ప్రజలు అయోమయంలో ఉన్నారు. దాన్ని తరలించడానికి లక్ష రూపాయలు ఖర్చు వస్తుంది. దాన్ని మీరు బరాయిస్తారా మీరు పెట్టుకుంటారా అని అక్కడి ప్రజలను విద్యుత్ శాఖ అధికారులు అడుగుతున్నారు. అదే విధంగానే సార్ జిల్లా కలెక్టర్ గారు చెప్పారు కదా మీరు ఎందుకు చేయడం లేదు అంటే వారు చాలా చెబుతారు కానీ దానికి డబ్బులు మేము పెట్టుకోలేము అని ఈరోజు వారు అంటున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులను డివైఎఫ్ఐ గా మేము అడుగుతున్నాము మీరు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నారా లేక ప్రజల సొమ్మును దోచుకోవడానికి ఉన్నారా అంటూ డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ మండిపడ్డారు. తక్షణమే అక్కడున్న ట్రాన్స్ఫార్మానికి తొలగించి వేరేచోట ఏర్పాటు చేయాలని చేరును ఎడల ప్రత్యక్ష ఆందోళనకు చేపడుతామని అవసరమైతే కరెంట్ ఆఫీస్ ఎదుట దీక్షలు కూర్చోవడం కూడా సిద్ధపడతామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించడం జరుగుతుందని శివ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి సాయి, ఉపాధ్యక్షులు రాఘవ,శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు రవి,శ్రీను,కుల్లాయప్ప,పెద్ద రమణ,శివ, వార్డు ప్రజలు వెంకటేశ్వర్లు,చిన్న జమ్మక్క,పెద్ద జమ్మక్క,శ్రావణి, విజయలక్ష్మి,వెంకటలక్ష్మి,రవణమ్మ,తదితరులు పాల్గొనడం జరిగింది.





# రౌడీ షీటర్లకు బేతంచెర్ల సి ఐ.కౌన్సిలింగ్.



**బేతంచెర్ల సెప్టెంబర్ 27 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మండలంలో రౌడీ షీటర్లుగా నమోదైన వారికి, ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎక్కడైనా సరే ! శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అల్లర్లు సృష్టించినా,చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని,రౌడీ షీటర్లకు గట్టిగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే రౌడీ షీటర్లకు,వారి వారి ప్రవర్తనలు మానుకొని,కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలిసి జన జీవన స్రవంతిలో కలిసి, సమాజంలో మంచి పేరు తెచ్చు కోవాలని తెలిపారు.జీవితంలో మార్పు తెచ్చుకొని,సత్ప్రవర్తనతో మెలిగి,భార్యా పిల్లలతో సుఖ జీవనం గడుపుటకు, మంచి అలవాట్లతో,ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎస్ఐ.రమేష్ బాబు పోలీసులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పీజీఆర్ఎస్

## క్యూఆర్ కోడ్ ద్వారా పీజీఆర్ఎస్‌పై అభిప్రాయాన్ని నమోదు చేసుకోవచ్చు

### కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపే ఉద్దేశంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో,రెవెన్యూ డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.

**క్యూఆర్ కోడ్ ద్వారా సమస్యల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్** పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో తమకు అందిన సేవలు, సమస్యల పరిష్కారంపై ప్రజలు తమ అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్‌ను క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్‌లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరం తెరుచుకునే పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పేజీలో అవసరమైన వివరాలను నమోదు చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా పీజీఆర్ఎస్ సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందనను క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని జిల్లా కలెక్టర్ కోరారు.

# టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు గ్రామంలో 35 లక్షల తో సిసి రోడ్డు



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం గ్రామం పాత ఎస్సీ కాలనీ చివర నుండి తార్ రోడ్డు వరకు పాత రోడ్డు అంతయు గుంతల మయంగా ఏర్పడి గ్రామ ప్రజలు ఊర్ల నుండి రోడ్డుకు రావాలన్నా నానా అవస్థలు పడుతుండడంతో ఈ కొత్త రోడ్డు నిర్మాణానికి 35 లక్షలతో సిసి రోడ్డుఅభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశం మేరకు గ్రామంలో సుమారు రూ.35 లక్షల సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.టిడిపి మండల అధ్యక్షులు రొద్ద రవీంద్రబాబు ఈ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు


# కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన మాజీ గూడూరు ఎంపీపీ కే. సునీత



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ని, అలాగే కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ని మాజీ గూడూరు ఎంపీపీ కే. సునీత మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.తమ పదవీకాలం ముగిసిన సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందని, తమ పదవీకాలంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేశామని కే. సునీత తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే. సునీత తో పాటు పలువురు ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవిత చరిత్ర తో అక్షర నివాళి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 27 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ సెప్టెంబర్ 28 న స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఏ4 డ్రాయింగ్ చార్టు మీద ఎటువంటి గీతలు లేకుండా మైక్రో పెన్ను తో భగత్ సింగ్ జీవిత చరిత్రను తెలుగు అక్షరాలతో వ్రాస్తూ ఆ మహా వీరునికి చిత్ర నివాళి అర్పించానని తెలిపారు. ఈ చిత్రం వేయడానికి 2 గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో భగత్ సింగ్ బాల్యం నుండి మరణం వరకు ఆయన జీవితంలో ముఖ్యమైన అంశాలు ఈ చిత్రంలో వ్రాసాను. భగత్ సింగ్ నాన్న కిషన్ సింగ్ మరియు చిన్నాన్న అజిత్ సింగ్ ఇద్దరు స్వాతంత్ర సమర యోధులే. అందుకే భగత్ సింగ్ కి చిన్ననాటి నుంచి దేశ భక్తి ఎక్కువ.భరతమాత ముద్దు బిడ్డ. విప్లవ వీరుడు.23 సవంత్సరాలకే దేశం కోసం ఉరి కొయ్య ను ముద్దాడి ప్రాణాలు అర్పించిన మహా వీరుడు.ప్రతి ఒక్కరు ఆ మహా నీయుని చరిత్ర తెలుసు కోవాలి. ముఖ్యంగా యువత కు స్ఫూర్తి భగత్ సింగ్.గతం లో ఎన్నో సార్లు ఆ మహా వీరుని చిత్రాలు వేసాను. ఈసారి ఈ విధంగా వేసాను.ఆ అమర వీరునికి జోహార్లు..



# గండికోటలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ స్వచ్ఛతా కార్యక్రమం..!







## పర్యాటక ప్రాంతాల పరిశుభ్రత, పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**కడప బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27: నంది పత్రిక** ప్రపంచ పర్యాటక దినోత్సవం2026 వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోటలో ఆదివారం ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అథారిటీ, వైఎస్ఆర్ కడప జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పర్యాటక శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని గండికోట కోట పరిసరాలను శుభ్రం చేశారు. ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా అనే ఇతివృత్తాన్ని నిర్దేశించిన నేపథ్యంలో, పర్యాటక రంగంలో సాంకేతికతతో పాటు పర్యాటక ప్రదేశాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ సంపద సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. జమ్మలమడుగు బీసీ సంక్షేమ బాలుర వసతి గృహానికి చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గండికోట కోట పరిసరాలు, పర్యాటకులు సందర్శించే ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా, పర్యాటక ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు విద్యార్థులకు సూచించారు. పర్యాటక ప్రాంతాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించగలదని వివరించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గండికోట కేవలం ఒక చారిత్రక కోట మాత్రమే కాకుండా, గొప్ప వారసత్వ సంపదతో పాటు పెన్నా నది లోయ అందాలను కలగలిపిన విశిష్ట పర్యాటక ప్రాంతమని తెలిపారు. పర్యాటక ప్రాంతాలను సందర్శించే ప్రతి ఒక్కరూ అక్కడి పరిశుభ్రతను కాపాడాలని, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని అధికారులు సూచించారు. చారిత్రక కట్టడాల గోడలు, నిర్మాణాలను దెబ్బతీయకుండా వాటి వారసత్వ విలువను కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలకు ఈ చారిత్రక సంపదను సురక్షితంగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. స్వచ్ఛతా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అధికారులు అభినందించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఆహార ఏర్పాట్లు చేసి అందించారు. స్వచ్ఛతా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ స్వచ్ఛతా కార్యక్రమం ద్వారా "పర్యాటక ప్రదేశం మనదే.. దాని పరిశుభ్రత, పరిరక్షణ మనందరి బాధ్యత" అనే సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్టీడీసీ డివిజన్ మేనేజర్ మల్లికార్జున గౌడ్, జిల్లా పర్యాటక శాఖ కార్యాలయ మేనేజర్ రామ్ కుమార్, పర్యాటక శాఖ సిబ్బంది, బీసీ సంక్షేమ బాలుర వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## నారిపోగు శోభారాణి విద్యకు, కుటుంబానికి అంకితమైన జీవితం





**పోరుమామిళ్ల సెప్టెంబర్ 27 ( నంది పత్రిక):** నారిపోగు శోభారాణి నాగార్జున సాగర్‌లో జన్మించింది. తల్లి రాజమ్మ, తండ్రి లక్ష్మయ్య దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, మంచితనం, విలువలతో పెరిగిన ఆమె జీవితంలో నిజాయితీ, నిబద్ధత, నమ్మకం, బాధ్యత అనే నాలుగు లక్షణాలు ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకున్నాయి. పోరుమామిళ్లలో గిరి నగర్ లో కాపురం ఉంటున్న నారిపోగు రాయప్ప మరియమ్మల పెద్ద కుమారుడైన నారిపోగు సింహరాయులు గారి తో వివాహమైంది. విద్యపై ఉన్న ఆసక్తితో హిందీ భాషను ఎంతో ఇష్టంగా అభ్యసించిన శోభారాణి గారు, అనంతరం హిందీ ప్రైవేట్ టీచర్‌గా తన వృత్తి జీవితాన్ని కొనసాగించారు. రైల్వే కోడూరు, ముక్కవారిపల్లి ప్రాంతాల్లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులకు హిందీ విద్యను అందించారు. విద్యార్థుల పట్ల ప్రేమ, తన వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ మంచి ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారు. కుటుంబ జీవితంలో ఆమెకు ముగ్గురు పిల్లలు. పెద్ద కుమారుడు మనోజ్ సాగర్, మధ్య కుమార్తె లావణ్య, చివరి కుమారుడు భాను ప్రకాష్. తన పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, వారికి మంచి విద్య, మంచి విలువలు అందించడానికి శ్రమించారు. తల్లిగా పిల్లల పట్ల చూపిన ప్రేమ, బాధ్యత, ఆప్యాయత ఆమె జీవితంలో ప్రత్యేకమైన అధ్యాయంగా నిలిచిపోయాయి. శోభారాణి గారి వ్యక్తిత్వంలో నిజాయితీ, నిబద్ధత, నమ్మకం, బాధ్యత ప్రధానమైన లక్షణాలు. ఏ పని చేసినా నిబద్ధతతో చేయడం, మాటకు విలువ ఇవ్వడం, తనను నమ్మినవారికి అండగా నిలవడం ఆమె స్వభావం. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు ఆమెకు పరిచయమైన వారితో ఆప్యాయంగా మెలిగేవారు. ఒక ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు జ్ఞానాన్ని పంచిన ఆమె, ఒక తల్లిగా తన పిల్లలకు జీవిత విలువలను నేర్పించారు. ఆమె జీవితం ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, ఆమెను కలిసిన ఎంతోమంది జీవితాలను కూడా ప్రభావితం చేసింది. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె నేర్పిన విలువలు, ఆమె చూపిన ప్రేమ, ఆమెతో గడిపిన జ్ఞాపకాలు కుటుంబ సభ్యుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి. ప్రతి అడుగులోనూ ఆమె మాటలు, ఆమె ఆశీస్సులు తమకు తోడుగా ఉన్నాయని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. "అమ్మ మనతో లేకపోయినాడ ఆమె నేర్పిన విలువలు మా జీవితాల్లో ఉన్నాయి.

**ఆమె జ్ఞాపకాలు మా గుండెల్లో ఉన్నాయి.** ఆమె ప్రేమ మా వెంట ఎప్పటికీ ఉంటుంది."నారిపోగు శోభారాణి గారి జీవితం నిజాయితీకి, నిబద్ధతకు, నమ్మకానికి, బాధ్యతకు ప్రతిరూపంగా నిలిచిపోతుంది. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నారు.

## చెప్పే మాటలకన్నా.. చేసే చేతలే మిన్న!

### సంకల్పం తీసుకున్న మూడో రోజే గోమాత సేవలో గుజ్జుల గౌరీశ్వర నాయుడు.



**నందికొట్కూరు సెప్టెంబర్ 27(నంది పత్రిక )** గోమాత సంరక్షణ సంకల్పంతో ముందుకు సాగుతున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు సంకల్పం తీసుకున్న మూడో రోజునే ఆదివారం నందికొట్కూరు సమీపంలోని మిద్తూరు రోడ్డులో అల్వాల కిషోర్ కుమార్ నిర్వహిస్తున్న శ్రీకృష్ణ గోశాలను సందర్శించి గోమాతలకు దాణా పెట్టి సేవ చేశారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు, నితీష్ మెడికల్ షాపు యజమాని మాలే రాజేష్ దంపతులు, గోశాల నిర్వాహకులు అల్వాల కిషోర్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గోమాతలకు పూజలు నిర్వహించారు. గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు. గోశాల నిర్వాహకులు అల్వాల కిషోర్ కుమార్ మాట్లాడుతూ, అవసరమైన చిన్నారులకు ఉచితంగా ఆవుపాలు అందించడంతో పాటు, ఆవులను పెంచుకోవాలనే ఆసక్తి ఉన్న రైతులు, పశుపోషకులకు ఉచితంగా ఆవులు అందించబడునని తెలిపారు. పండుగలు, పుణ్యదినాల్లో అవసరమైన వారికి గోమయం, గోమూత్రం ఉచితంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు.



## సౌభాగ్య పౌడర్ విక్రయిస్తే కఠినచర్యలు



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 27 (నంది పత్రిక):** కల్లాపు నీటిలో కలిపే సౌభాగ్య పౌడర్ ను విక్రయిస్తే అలాంటి దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ జయప్ప తెలిపారు. ఆదివారం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలోని కిరాణా దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన సౌభాగ్య పౌడర్ ను ఎవరు కూడా ప్రజలకు విక్రయించకూడదని అందుకు విరుద్ధంగా ఎవరైనా సౌభాగ్యపౌడర్ విక్రయిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణదారులకు తెలియజేశారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## శంషాబాద్ వద్ద హైవేపై కాలిబూడిదైన కారు.. సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్

శంషాబాద్ సమీపంలో హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై పెను ప్రమాదం తృటిలో తప్పింది. ప్రయాణిస్తున్న ఓ కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం జరగలేదు. అయితే, కారు మాత్రం పూర్తిగా కాలి బూడిదైంది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళుతున్న కారులో శంషాబాద్ వద్దకు రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఇంజిన్ భాగం నుంచి పొగలు రావడాన్ని డ్రైవర్ వెంటనే గమనించాడు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా కారును రోడ్డు పక్కకు ఆపి, వాహనం నుంచి కిందకు దిగిపోయాడు. కొన్ని క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడి కారును పూర్తిగా చుట్టుముట్టాయి.

## డ్రోన్ కెమెరాకు చిక్కిన వేటగాళ్లు... 16 కేజీల అడవి పంది మాంసం స్వాధీనం, ముగ్గురు అరెస్ట్




**వెలుగోడు సెప్టెంబర్ 27 నంది పత్రిక:** అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడుతూ, వాటి మాంసాన్ని తరలిస్తున్న ముగ్గురు వేటగాళ్లను శనివారం వెలుగోడు అటవీ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు వెల్లడించారు.

**డ్రోన్ నిఘాతో దొరికిపోయిన నిందితులు:** అటవీ రక్షణలో భాగంగా అధికారులు నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శనివారం కొత్త రామాపురం పొలాల వద్ద కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా అడవి పంది మాంసాన్ని బైక్‌లపై తరలిస్తుండగా డ్రోన్ కెమెరాకు స్పష్టంగా చిక్కారు. డ్రోన్ దృశ్యాల ఆధారంగా వెంటనే అప్రమత్తమైన వెలుగోడు అటవీ సిబ్బంది రంగంలోకి దిగి నిందితులను పట్టుకున్నారు.

**ముగ్గురిపై కేసు నమోదు – మాంసం దహనం:** అరెస్ట్ అయిన వారిని కొత్త రామాపురం గ్రామానికి చెందిన చిన్నబోయిన వెంకటేశ్వర్లు, జండోత్ రవి నాయక్, వడగండ్ల రమణయ్యలుగా గుర్తించారు. వారి వద్ద నుంచి 16 కేజీల అడవి పంది మాంసం, అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేశారు. పశు వైద్యాధికారి చేత స్వాధీనం చేసుకున్న మాంసానికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం, సాక్షుల సమక్షంలో ఆ మాంసాన్ని నిప్పు పెట్టి పూర్తిగా కాల్చివేశారు.

**అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు: ఎఫ్ఆర్ఓ హెచ్చరిక** ఈ సందర్భంగా రేంజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ... అటవీ జంతువులను వేటాడటం, వాటి మాంసాన్ని దగ్గర ఉంచుకోవడం, విక్రయించడం లేదా తినడం చట్టప్రకారం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం డ్రోన్ నిఘా ఉంటుందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ దాడి మరియు తనిఖీ కార్యక్రమాలలో ఫారెస్ట్ గోపితో పాటు ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బుగ్గనకు తనయుడు అర్జున్ రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు.



**బేతంచెర్ల సెప్టెంబర్ 27 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎపి. ఆర్ధిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి మరియు ఆయన తనయుడు, యువ నాయకుడు బుగ్గన అర్జున్ రెడ్డికి జన్మ దిన వేడుకలను వైసిపి శ్రేణులు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. తండ్రీ,తనయుల జన్మదినం సందర్భంగా ఆదివారం నాడు, వైసిపి శ్రేణులు పట్టణ కార్యాలయంలో పెద్ద కేక్ ను కట్ చేసి,సంతోషంగా ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. జై బుగ్గన -జైజై బుగ్గన -బుగ్గన నాయకత్వం - వర్ధిల్లాలి. అనే నినాదాలతో పరిసర ప్రాంతం మారు మ్రోగింది. అందరూ కలిసి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఆయన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహిస్తాం : రైల్వే క్రీడాకారుడు నిమ్మి కృష్ణ యాదవ్



**నంది పత్రిక ఆత్మకూరు** శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా చదువుతో పాటు క్రీడల్లో సహకరిస్తామని ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మి కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఆత్మకూరు స్టేడియం లో కబడ్డీ శిక్షణ తీసుకొని గోవా లో ఈనెల 28 న జరిగే వై ఎస్ పి ఏ యూత్ స్పోర్ట్స్ ప్రమోషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ క్రీడల్లో పాల్గొనడానికి వెళ్తున్నా క్రీడాకారులను అభినందించారు. అక్కడ జరిగే పోటీల్లో మంచి ప్రతిభ చూపించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని తెలిపారు. స్టేడియం లో క్రీడాకారులకు తమ వంతు సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. స్టేడియం లో క్రీడాకారులకు శిక్షకులచే మెలకువలు నేర్పి మంచి ఫలితాలు సాధించేలా చేస్తున్నా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్తాయి నుంచి అంతర్జాతీయ స్తాయి లో పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,కబడ్డీ శిక్షకులు సతీష్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## మాధవరంలో పోలీసుల కార్డన్ సెర్చ్

### 18 మద్యం బాటిళ్లు స్వాధీనం.. ఒకరి అరెస్ట్



**వెలుగోడు, సెప్టెంబర్ 27 (నంది పత్రిక):** వెలుగోడు మండలంలోని మాధవరం గ్రామంలో పోలీసులు ఆదివారం ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్సై సురేష్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది గ్రామంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 18 క్వార్టర్ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. అలాగే గ్రామంలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. 8 ద్విచక్ర వాహనాలు, 2 ట్రాక్టర్లకు సంబంధించిన పత్రాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి** తనిఖీల అనంతరం ఎస్సై సురేష్ గ్రామస్తులతో సమావేశమై పలు సామాజిక, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులకు స్పందించవద్దని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోలీసుల చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్డన్ సెర్చ్‌లో ఎస్సై సురేష్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# “రాయలసీమ ఇంటర్ కాలేజియేట్ షటిల్ బ్యాడ్మింటన్ (2026-2027)“ ముగింపు





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 27 ( నంది పత్రిక )** నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో రాయలసీమ ఇంటర్ కాలేజియేట్ షటిల్ బ్యాడ్మింటన్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. విజయ్ కుమార్ నాయుడు విచ్చేశారు. అలాగే కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి, రాయలసీమ విశ్వవిద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డా. కె. వి. శివకిషోర్ , కళాశాల ప్రిన్సిపల్ కె. బి. వి. సుబ్బయ్య , కళాశాల డైరెక్టర్ డా. జి. హేమంత్ రెడ్డి వివిధ కళాశాలల క్రీడాకారులు హాజరయ్యారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో చురుగ్గా పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచారని కొనియాడారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ఓటమి చెందిన జట్లు నిరాశ చెందకుండా, ఎక్కడ లోపం జరిగిందో సమీక్షించుకుని ముందుకు సాగితే జీవితంలో తప్పక విజయాలు సాధించవచ్చని సూచించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ బి. విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మన విశ్వవిద్యాలయం తరపున ఆడే అవకాశాలను అందిపుచ్చుకోవాలని, తద్వారా అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కళాశాలకు, విశ్వవిద్యాలయానికి మరింత మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కె. బి. వి. సుబ్బయ్య మాట్లాడుతూ, పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరూ తమ క్రీడా నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికితీయడానికి ఎల్లప్పుడూ ముందుండాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డా. జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా ఈ టోర్నమెంట్ నిర్వహణకు అవకాశం కల్పించిన రాయలసీమ విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విజేతలైన తమ కళాశాల విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలలో రాణించే విద్యార్థులకు కళాశాల ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని, వారు ప్రతిభను చాటుకునేందుకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. డా. కె. వి. శివకిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలలో ఎంతో చురుగ్గా పాల్గొంటూ శారీరక దృఢత్వాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. చాలామంది విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించలేక వెనుకబడిపోతుంటారని, అలాంటి వారికి శ్రీ రామకృష్ణ కళాశాల యాజమాన్యం సరైన వేదికను అందిస్తూ నిరంతరం ప్రోత్సహిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు.

**బహుమతుల వివరాలు**

**బాలికల విభాగం:** ప్రథమ బహుమతి: శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల, నంద్యాల – ద్వితీయ బహుమతి: రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు – తృతీయ బహుమతి: బి.వి.ఆర్.డి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాణ్యం

**బాలుర విభాగం:** ప్రథమ బహుమతి: శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల, నంద్యాల **ద్వితీయ బహుమతి:** బి.వి.ఆర్.డి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాణ్యం

**తృతీయ బహుమతి:** రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు కార్యక్రమంలో భాగంగా రాయలసీమ విశ్వవిద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డా. కె. వి. శివకిషోర్ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.






# సచివాలయ ఉద్యోగుల భర్తీలో అక్రమాలు జరిగి ఉంటే విచారణ ఎందుకు చేయలేదు?

### సచివాలయ ఉద్యోగాలతో పాటు మెగా డీఎస్సీ పై సిబిఐ విచారణ సిద్ధమా? ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కి వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం సవాల్.

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 27** వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో భర్తీ చేసిన గ్రామ సచివాలయ ఉద్యోగాల భర్తీలో దాదాపు రూ 500 కోట్ల అవినీతి జరిగిందంటున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అది వాస్తవం అయితే దానితోపాటు మెగా డీఎస్సీ పై కూడా సిబిఐ విచారణకు సిద్ధమా? అని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సవాల్ విసిరారు. కడప నగరంలోని వైయస్సార్ సిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉదయం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగాలకు సంబంధించి వై.ఎస్ జగన్ సర్కార్ అత్యంత పారదర్శకంగా 2019 జులై నుంచి సెప్టెంబర్ వరకు ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ 30న 1,26,172 మంది సచివాలయ ఉద్యోగాలకు నియామకపు ధృవ పత్రాలను అందజేసి, అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అధికారకంగా పనులు ప్రారంభించారని ఆయన వివరించారు. మీరు ఆరోపణలు చేసినట్లు ఒక్కొక్క సచివాలయ ఉద్యోగి వద్ద నుండి రూ 5 నుండి10 లక్షల వరకు వసూలు చేసి ఉంటే, 3,437 మందికి క్రీడా కోటా క్రింద ఉద్యోగాలు ఇస్తే అందులో 801 మందికి ఎలాంటి ధృవపత్రాలు లేనప్పటికీ ఉద్యోగాలిచ్చిరని ఇప్పుడు మాట్లాడడం ఏమిటని? ఆయన నిలదీశారు. నారా చంద్రబాబు నాయుడు 2024 జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని, నిజంగా సచివాలయ ఉద్యోగాల భర్తీలో అక్రమాలు, అవినీతి జరిగి ఉంటే దీనిపై విచారణకు ఎందుకు ఆదేశించలేదో? రాష్ట్ర ప్రజానీకానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు సర్కార్ లోని కూటమి ప్రభుత్వం, విద్యామంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ ఉద్యోగాల భర్తీలో పారదర్శకంగా నిర్వహించి ఉంటే... క్రీడా కోటాలో భారీ ఎత్తున అక్రమాలు జరిగి ఉండకపోతే వైయస్ జగన్ సవాల్ విసిరినట్లు, డిమాండ్ చేసినట్లు సిబిఐ విచారణకు ఎందుకు వెనకంజు వేస్తోందని? ఆయన సూటిగా ప్రశ్నించారు. శాప్ కార్యాలయం వద్ద వైయస్సార్ సిపి మెగా డీఎస్సీ పై శాంతియుతంగా ధర్నా చేస్తుంటే ముందే నిర్ణయించుకున్న వ్యూహంలో భాగంగా ముందే శాప్ కార్యాలయం లోపలికి టి.డి.పి, కూటమి గుండాలను ఎందుకు తరలించారని? దగా పడ్డ విద్యార్థులపై కూటమి గుండాలు ఎందుకు దాడి చేశారని? పోలీసులు ఆందోళన కారులపై ఎందుకు లాఠీ ఛార్జ్ చేశారని? దాడిలో గాయపడిన రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పూనూరు గౌతమ్ రెడ్డి ఎందుకు స్పృహతప్పి పడిపోయారని? దీనిపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్సార్ సిపి శ్రేణులపై, దగా పడ్డ విద్యార్థులపై దాడులు, పోలీసు లాఠీ చార్జీలు నగ్నంగా కనిపిస్తుంటే... వైసిపి గంజాయి, రౌడీ బ్యాచ్ గూండాలున్నారంటూ అసత్య పిట్టకథలు, కట్టు కథలు చెప్పడం... గ్లోబెల్స్ ప్రచారం చేయడం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని ఆయన ఎద్దేవ చేశారు. దమ్ముంటే సచివాలయ ఉద్యోగస్తుల, మెగా డీఎస్సీ పై సిబిఐ విచారణ చేయించాలని... దీనిపై సవాల్ లు ప్రతి సవాళ్లు అంటూ అనవసర రాద్ధాంతం చేయకుండా సిబిఐ విచారణకు సిద్ధం కావాలని రెడ్యం తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి జిల్లా బి.సి విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ పాల్గొన్నారు.




## అశోక్ నగర్ బస్టాప్ వద్ద ముమ్మరంగా ‘స్వచ్ఛ‘ పనులు.. స్పందించిన ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి,




### రంగంలోకి మున్సిపల్ అధికారులు!

**కడప కార్పొరేషన్:** కడప నగరపాలక సంస్థ పరిధిలోని అశోక్ నగర్ బస్సు స్టాప్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ముమ్మరంగా స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో స్థానికులు వేస్తున్న వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వ్యాపించింది. దీంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై స్థానికుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు టీడీపి నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అనంతరం సమస్య తీవ్రతను కడప ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి గారు .. బస్టాప్ పరిసరాల్లో ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించి, శుభ్రపరచడంతో పాటు బస్టాప్ చుట్టూ గ్రీనరీ (మొక్కలు) పెంచి ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కడప నగరపాలక సంస్థ అధికారులు త్వరితగతిన స్పందించి పారిశుధ్య పనులను ప్రారంభించారు. కడప నగరపాలక సంస్థ శానిటరీ ఇన్స్ పెక్టర్ నరేష్ (ఈస్ట్ జోన్) 5/1 సచివాలయ శానిటరీ సెక్రటరీ మల్లారెడ్డి గార్ల ప్రత్యక్ష ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడ పేరుకుపోయిన వేస్టేజ్ మరియు చెత్తాచెదారాన్ని యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మరియు స్థానిక నాయకులు మాట్లాడుతూ:“నగరంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తే చర్యలు తీసుకుంటాం. అశోక్ నగర్ బస్టాప్ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి, త్వరలోనే చుట్టూ మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దుతాం. ప్రయాణికులు, స్థానికులు కూడా పరిసరాల పరిశుభ్రతపై సహకరించాలి“ అని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కలసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక ఎన్నికలలో కలిసి పనిచేసి విజయం సాధిద్దాం అని కూటమి నాయకులు అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కర్నూలు నగరంలోని పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు 22 వార్డులలో పాత కల్లూరు లోని 43, 44వ వార్డులలో ఏదో ఒకటి బిజెపికి కేటాయించాలని ఆదివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, గౌరు వెంక రెడ్డిని వారి ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమిలో భాగంగా కల్లూరు 43, 44వ వార్డులలో ఒక వార్డు బిజెపికి కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పాణ్యం నియోజకవర్గ పరిధి 22 వార్డులను కూటమి కైవసం చేసుకునే విధంగా పనిచేసి విజయాన్ని సాధిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి యాదవ్, మీసాల గంగాధర్, తారకేశ్వర్ రెడ్డి, బి కె రవి, చామకూర నాగేంద్ర, వేముగడ్డ జనార్ధన్, పరశు రాముడు జి ఎస్ శేషన్న, జి ఎస్ ప్రకాష్ , మీసాల చిరంజీవి, ఎ విజయ్, రాంబాబు, శివ,అక్కెం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో రూ 1.40 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ

### శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు అర్బన్ 29 వ వార్డ్ సప్తగిరి నగర్, వివిఎస్ ఫంక్షన్ హాల్ రోడ్ నందు పలు అభివృద్ధి పనులలో భాగంగ రూ 1 కోటి 40 లక్షల నిధులతో సిసి రోడ్లు (రూ 90 లక్షలు), సీసీ డ్రెయిన్ ల (రూ 50 లక్షలు) పనులకు పాణ్యశ్రీ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి భూమి పూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్ కె శ్రీనివాసరావు, వీరేంద్ర కుమార్, సర్దార్, నరసింహ, రామష్ణ, లింగన్న, ఎరుకలి కుమార్, బబ్లూ, జనసేన పార్టీ నాయకులు షబ్బీర్, మున్సిపల్ అధికారులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పాత్రికేయులు అబ్దుల్లా వివాహవేడుకలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్.



**నందికొట్కూరు సెప్టెంబర్ 27 (నందిపత్రిక )** పట్టణములోని ముబారక్ పంక్షన్ హాల్ నందు ప్రజాప్రతిభ పాత్రికేయులు అబ్దుల్లా వివాహ వేడుకలు బంధుమిత్రులు మరియు ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతల, ముస్లిం మత పెద్దల నడుమ వివాహ వేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, వైసిపి నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉస్మాన్ భాష, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ మాజీ కౌన్సిలర్ చిన్నరాజు, పాత్రికేయులు పగడం గోపి, మద్దూరు స్వామన్న,పసుల శ్రీనివాసులు నాయుడు,కాటేపోగు స్వామన్న,టీడీపీ ఏబీయం పాలెం నాయకులు బొల్లెద్దుల రాజన్న, ప్రవీణ్ రగడ, మరియు సిరిగిరి జయన్న, అశోక్ కుమార్ తదితరులు హాజరై పాత్రికేయులు అబ్దులా కు వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 27(నంది పత్రిక):–** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు నేడు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్) నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని, అర్జీల పరిష్కార స్థితిని టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పీజీఆర్ ఎస్ లో సమర్పించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించాలని ఆదేశించారు.

## పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తా.. సయ్యద్ మహబూబ్ బాషా యంఏ., బీ ఎడ్..



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 27** వైఎస్సార్‌సీపీ ఖాజీపేట మండల ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి, మండల కన్వీనర్ డి. మురళి మోహన్ రెడ్డికి, జిల్లా కార్యదర్శి పి.వి. రాఘవ రెడ్డికి, రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డికి సయ్యద్ మహబూబ్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సయ్యద్ మహబూబ్ బాషా పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ (సాంకేతిక భాష) దినోత్సవం, అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలు.







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్, 27 సెప్టెంబర్, నంది పత్రిక** వైకల్యం చదువుకు అడ్డంకి కారాదని, ఎట్టి పరిస్థితి లోనూ చదువును మధ్యలో ఆపకూడదని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరంలోని డి.ఎన్.ఆర్. కాలేజీ శ్రీ రామకృష్ణ సభా మందిరంలో వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పశ్చిమ గోదావరి జిల్లా డెఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ (సాంకేతిక భాష) దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** సమాజంలో బధిరులకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం, సాంకేతిక (సైన్) భాష ప్రాముఖ్యతపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం అన్నారు. ఈరోజు తమతో గడపడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ బధిరుల వారోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని బధిరులు అందరూ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవాలని తెలిపారు. వైకల్యం ఉన్నంత మాత్రాన తాము అనుకున్న లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహించరాదని, తమలాంటి వారికిగ్రాహ్య శక్తి ఎక్కువగా ఉంటుందని అన్నారు. తాము పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసిస్తే తప్పక లక్ష్యం సాధించగలుగుతారని అన్నారు. ఆటల్లో, చదువులో తమకు ఎటువంటి సమస్య ఎదురైన ప్రభుత్వ యంత్రాంగం తమకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఐదుగురు బధిరులకు స్మార్ట్ ఫోన్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి వారికి ఆప్యాయతగా తినిపించారు. బధిరులు వారి సంకేతాలను జిల్లా కలెక్టర్ వారికి తెలియజేస్తూ ఆనందోత్సాహం తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల చివరి ఆదివారం నాడు "ప్రపంచ బధిరుల దినోత్సవం" నిర్వహించుకోవటం జరుగుతున్నదని, దీనిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో సెప్టెంబర్ 27, ఆదివారం నాడు నిర్వహించడమైనదన్నారుసెప్టెంబర్ 21 నుండి 27 వరకు అంతర్జాతీయ బధిరుల వారంగా పాటిస్తారన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 23ను "అంతర్జాతీయ సాంకేతిక భాషా దినోత్సవంగా" జరుపుకుంటారన్నారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ది డెఫ్ సంస్థ ఈ దినోత్సవాన్ని ప్రారంభించిందన్నారు.బధిరుల హక్కులు, సమాజంలో వారి భాగస్వామ్యం, సమాన అవకాశాల గురించి ప్రపంచానికి తెలియజేయడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. సైన్ లాంగ్వేజ్ (సాంకేతిక భాష) ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్య, ఉద్యోగం లో సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బధిరులకు సాంకేతిక భాష ప్రసార సాధనంగా, సంభాషణ మాధ్యమంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న 'సదరం' సర్టిఫికేట్ ద్వారా వైద్య ధృవీకరణ, ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు,ఉచిత వినికిడి పరికరాల పంపిణీ వంటివి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వీరికి ప్రత్యేక పాఠశాలలు, స్కాలర్‌షిప్‌ల సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పశ్చిమ గోదావరి జిల్లా డెఫ్ అసోసియేషన్, డిఎన్ఆర్ కళాశాల యాజమాన్యం కలిసి మెమోంటో, దృశ్యాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా డెఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. ఉమామహేశ్వరరావు, జనరల్ సెక్రటరీ తోట రాము, ప్రముఖ సాంఘిక సంఘసంస్కర్త చెరుకూరి రంగస్వామి, డిఫ్ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ సిహెచ్ తాతారావు, టిటిడి బధిరుల పాఠశాల విద్యార్థులు, డి ఎన్ ఆర్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ పాండురంగారావు, డిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.













## యాదావిధిగా నేడు (సెప్టెంబర్ 28న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాల లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్27, నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం సెప్టెంబర్ 28వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వ హించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు . అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వ యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడి నట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకో వచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కా ర ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్ర దించవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రది స్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమి తమైన వారు, తీవ్రమైన అనారో గ్యంతో బాధపడు తున్న వారిని పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలకు తీసుకు రాలవద్దని తెలిపా రు.అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సింహాద్రినాథుడిని దర్శించుకున్న గంట్ల

### మెట్ల మార్గంలో స్వామి నిజరూప దర్శనం.

### తొలి పావంచ వద్ద ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27: నంది పత్రిక** సింహాచలం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని ఆదివారం తెల్లవారుజామున సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మెట్ల మార్గంలో తొలి పావంచ వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెట్ల మార్గంలో కొలువున్న స్వామివారి నిజరూపాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు తాకిడి గణనీయంగా పెరిగిందని ఇదే ఆధ్యాత్మిక వైభవం మరింతగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు గంట్ల తెలిపారు.

## దళిత క్రైస్తువు లకు ఎస్సీ హోదా కల్పించాలి

### వంగవీటి మోహన్ రంగా కుటుంబానికి మాల మహానాడు అండగా ఉంటుంది

### నల్లి రాజేష్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిలా పాలకొల్లు నియోజకవర్గం , పాలకొల్లు మండలం లంకలకోడేరు రాజీవ్ కాలనీ హాలు వద్ద ఆదివారం నాడు మాలమహానాడు సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన రంగాకు కులం ఆపాదించడం సరికాదని, రంగా అందరివాడని నల్లి రాజేష్ అన్నారు. వదళితుల పక్షాన రంగా నిలబడి అండగా నిలబడి పోరాడిన విషయాన్ని దళితులు ఎప్పటికి మర్చిపోరని . దళితుల పక్షాన నిలబడి రంగా ఎంతో సేవ చేశారని కొనియాడారు. రంగా కుటుంబానికి మాలమహానాడు అన్నివేళలా అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా నల్లి రాజేష్ మాలమహానాడు లంకలకోడేరు గ్రామ కమిటీని పలువురు మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు,

**నూతన కమిటీ**

1 ఏలూరి రాజ్ కమల్ గ్రామ అధ్యక్షులు
2 బందెల పృధ్వీరాజ్ గ్రామ కార్యదర్శి
3 చొప్పుల వెంకట్రావు మండల కార్యదర్శి
4 బద్దా సంపద రావు గ్రామ ఉపాధ్యాక్షులు
5 అడిదెల తేజ సంయుక్త కార్యదర్శి
6 కర్ని సురేంద్ర. గ్రామ కోశాధికారి
7 పీతల పవన్ మండల యువజన కార్యదర్శి
8 విప్పత్తి రవి వర్మ కమిటీ మెంబర్
9 ఏలూరి ఆనంద కమల్ కమిటీ మెంబర్
10 కత్తిమండ సచిన్ కమిటీ మెంబర్
11 ఏనుగుపల్లి రాజేంద్రప్రసాద్ మండల యువజన కార్యదర్శి
12 చొప్పల రాజేష్ మండల ఉపాధ్యక్షులు
13 ఏనుగుపల్లి రమేష్ గ్రామ యువజన అధ్యక్షులు
14 కత్తిమండ అశోక్ కమిటీ మెంబర్
15 ఉన్నమట్ల గణేష్ కమిటీ మెంబర్
16 చొప్పల జాన్ బాబు మండల కార్యదర్శి
17 తేలి ప్రదీప్ గ్రామ యువజన కార్యదర్శి
18 పల్లి ప్రశాంత్ గ్రామ సహాయ కార్యదర్శి

ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యదర్శిలు కర్ని జోగయ్య, మర్రె సామ్యూల్, జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, జిల్లా కోశాధికారి ఏనుగుపల్లి చంద్రశేఖర్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాలపర్తి కృపానాథ్, జిల్లా సంయుక్త కార్యధ్వర్శి తోకల జనార్ధన్, జిల్లా కార్యదర్శి విప్పర్తి నవీన్, పాలకొల్లు మండల అధ్యక్షులు గుమ్మాపు రవి, పా లకొల్లు మండల మహిళ అధ్యక్షురాలు చిలకపాటి మేరిరత్నం, పాలకొల్లు నియోజకవర్గ కార్యదర్శి కొయ్యే లక్ష్మణరావు, పాలకొల్లు మండల యూత్ ప్రెసిడెంట్ మందపాటి జోసెఫ్ రాజు, పోడూరు మండల యూత్ ప్రెసిడెంట్ సరెళ్ళ రఘు, జిల్లా కార్యదర్శి పోనుకుమట్ల వీరస్వామి , పాలకొల్లు నియోజక వర్గ సంయుక్త కార్యదర్శిలు కప్పల కోటేశ్వరరావు, సరెళ్ళ రామారావు, మొదలగువారు పాల్గొన్నారు



## దివంగత టిడిపి నేత ఆళ్ల నాని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్...





**- విద్యార్థి దశ నుంచే ఆళ్ల నానితో ఎంతో సాన్నిహిత్యం**

**- ఆళ్ల నాని ఆకస్మిక మరణం జిల్లా రాజకీయాలకు, వారి కుటుంబానికి తీరని లోటు**

**- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని**

**ఏలూరు బ్యూరో చీఫ్ వ్ సెప్టెంబర్ 27 నంది పత్రిక** ఇటీవల గుండెపోటుకు గురి అయ్యి ఆకస్మికంగా మృతి చెందిన మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నాయకులు దివంగత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) సంస్మరణ సభ ఆదివారం ఏలూరులోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ హాజరై, ఆళ్ల నాని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారూ మాట్లాడుతూ.. ఏలూరులోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో తాను చదువుతున్నప్పుడు విద్యార్థి దశ నుంచే తనకు ఆళ్ల నానితో ఎంతో స్నేహపూర్వక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో రంగప్రవేశం చేసిన నాని, ఎమ్మెల్యే స్థాయి నుంచి డిప్యూటీ సీఎం వరకు ఎదగడం ఎంతో అభినందనీయమని, తన 30 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎంతోమంది ఆత్మీయులను, అభిమానులను సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజల మనిషిగా పేరుగాంచిన ఆయన అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, బాధను కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆకస్మిక మృతి జిల్లా రాజకీయ రంగానికి, ప్రత్యేకించి వారి కుటుంబానికి పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఆళ్ల నాని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు..

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా కార్యక్రమాలు




**భీమవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27: నంది పత్రిక** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ అవగాహనా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి ఎ. వెంకట అప్పారావు పాల్గొని విద్యార్థులకు పర్యాటక రంగం ప్రాధాన్యత, పశ్చిమ గోదావరి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్థానిక పర్యాటక అవకాశాలు మరియు ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ కంటెంట్, ూ× ఆధారిత సాధనాలు మరియు ఇతర సాంకేతిక వనరులను ఉపయోగించి పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించే విధానాలను విద్యార్థులకు వివరించారు. పర్యాటక అభివృద్ధిలో యువత పాత్రపై అవగాహన కల్పించారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా డిజిటల్ క్యాంపెయిన్ మరియు వర్క్‌షాప్ నిర్వహించి, పర్యాటక రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వినియోగించుకోవచ్చో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులతో అవగాహనా సమావేశం మరియు పర్యాటక ర్యాలీ నిర్వహించారు. పర్యాటక ప్రదేశాల పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక సంస్కృతి మరియు వారసత్వ సంపద పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.ఆర్.కె. వర్మ, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ హరీష్ వర్మ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు పర్యాటక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా పశ్చిమ గోదావరి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రచారం కల్పించేందుకు యువత భాగస్వామ్యం అవసరమని అధికారులు పేర్కొన్నారు.



# జర్నలిస్టు అవార్డుల దరఖాస్తులు అక్టోబర్ 05 వ తేదీ వరకు పొడిగింపు

**జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం**

**2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం**

**12 విభాగాల్లో పురస్కారాలు**

**రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు**

**రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్**

**విజయవాడ, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 27, నంది పత్రిక** జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందు తెలిపిన విధంగా సెప్టెంబర్ 28 లోగా ఉన్న గడువును 2026 అక్టోబర్ 05 వ తేదీ కి పొడిగించడం జరిగింది. అర్హత కలిగిన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 అక్టోబర్ 05 వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోగా కింది చిరునామాకు పంపాలి. డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ, 2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ 520013.

**కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు** కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం
2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు
3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

**దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు**

1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

**నగదు పురస్కారం: రూ.2 లక్షలు**

**అర్హతలు:** జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

**2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు** గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.

- ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

**ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష**

**అర్హతలు:** ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు**

నగదు పురస్కారం: రూ.1 లక్ష

**అర్హతలు:** రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

**4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు**

నగదు పురస్కారం: రూ.1 లక్ష

**అర్హతలు:** ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

**5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు**

నగదు పురస్కారం: రూ.1 లక్ష

**అర్హతలు:** ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.

**6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు**

నగదు పురస్కారం: రూ.1 లక్ష

**అర్హతలు:** కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

**7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు**

నగదు పురస్కారం: రూ.1 లక్ష

**అర్హతలు:** కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం ముఖ్య నిబంధనలు** జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫోటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి. వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు. అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు. ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది. ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు:

# బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయితే ఆందోళన చెందవద్దు

## ముందుగా కారణాన్ని తెలుసుకుని చట్టబద్ధమైన విధానంలో చర్యలు తీసుకోండి.

**ఖాతాపై విధించిన ఫ్రీజ్ లేదా లియన్ వివరాలను బ్యాంకు నుంచి తెలుసుకుని, అవసరమైన ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించండి. సైబర్ నేరాలకు సంబంధించిన లావాదేవీలతో ఖాతాకు సంబంధం ఉన్నట్లయితే దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలి జిల్లా ఎస్పీ తుషార్ డూడి,**

**చిత్తూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 27 నంది పత్రిక** చిత్తూరు జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయిన సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమైన సూచనలు చేశారు.కొన్ని సందర్భాల్లో బ్యాంక్ ఖాతాలపై లిడెబిట్ ఫ్రీజ్, లియన్, హోల్డ్ లేదా ఇతర ఆంక్షలు విధించబడే అవకాశం ఉందని తెలిపారు. ఇవి సైబర్ నేరాల దర్యాప్తు, చట్టపరమైన ఆదేశాలు, బ్యాంకింగ్/నియంత్రణ సంబంధిత కారణాలు లేదా ఇతర కారణాల వల్ల ఉండవచ్చని, అందువల్ల ఖాతా ఫ్రీజ్ అయిన వెంటనే ఆందోళన చెందకుండా ముందుగా ఖాతాపై ఆంక్ష విధించడానికి గల కారణాన్ని తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.సైబర్ నేరాల దర్యాప్తులో భాగంగా అనుమానాస్పద లేదా వివాదాస్పద లావాదేవీలతో సంబంధం ఉన్న బ్యాంక్ ఖాతాలను పరిశీలించే అవకాశం ఉంటుందని ఎస్పీ గారు తెలిపారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తి స్వయంగా సైబర్ నేరానికి పాల్పడకపోయినా, సైబర్ నేరానికి సంబంధించిన నగదు లావాదేవీ తమ ఖాతా ద్వారా జరిగిన కారణంగా ఖాతా కూడా దర్యాప్తులోకి రావచ్చని పేర్కొన్నారు.

**బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయితే ఏం చేయాలి?**

1. ముందుగా సంబంధిత బ్యాంకును సంప్రదించాలి

ఖాతా ఎందుకు ఫ్రీజ్ అయిందో, ఖాతాపై ఐవఎిణ్ ఖీతీవవఓవ / ాఱవఅ / ఒశీశ్రీస వంటి ఏ రకమైన ఆంక్ష విధించబడిందో బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకోవాలి.

అలాగే, అందుబాటులో ఉంటే ఫిర్యాదు లేదా రిఫరెన్స్ నంబర్, సంబంధిత పోలీసు విభాగం, దర్యాప్తు అధికారి లేదా ఇతర సంబంధిత అధికారుల వివరాలను బ్యాంకు నుంచి తెలుసుకోవాలి. 2. ఖాతా మరియు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలిఖాతా స్టేట్‌మెంట్, ఖూ×/చీజుఖీ/×వీూ లావాదేవీల వివరాలు, ుతీఱఅఅయిఱశీఅ ×ణలు, చెల్లింపు రసీదులు, ఇన్వాయిస్‌లు, కొనుగోలు/అమ్మకాల వివరాలు, సంబంధిత వ్యక్తులతో జరిగిన కమ్యూనికేషన్ మరియు ఇతర అవసరమైన పత్రాలను భద్రపరచుకోవాలి.సైబర్ నేరానికి సంబంధించిన ఫిర్యాదుల్లో బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆన్‌లైన్ మనీ ట్రాన్స్‌ఫర్ రసీదులు మరియు ఇతర సంబంధిత ఆధారాలు ముఖ్యమైనవిగా ఉంటాయి.3. సైబర్ నేర దర్యాప్తు కారణంగా ఖాతా ఫ్రీజ్ అయితే సంబంధిత దర్యాప్తు అధికారిని సంప్రదించాలిబ్యాంకు ద్వారా అందిన వివరాల ప్రకారం ఖాతా సైబర్ నేరానికి సంబంధించిన దర్యాప్తులో భాగంగా ఫ్రీజ్ చేయబడినట్లయితే, సంబంధిత దర్యాప్తు అధికారిని సంప్రదించి తమ ఖాతా మరియు లావాదేవీలకు సంబంధించిన వాస్తవాలను వివరించాలి.తాము చట్టబద్ధంగా నిర్వహించిన లావాదేవీలకు సంబంధించిన బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ుతీఱఅయిఱశీఅ ×ణం, ఖూ× వివరాలు, రసీదులు, ఇన్వాయిస్‌లు మరియు ఇతర సంబంధిత ఆధారాలను దర్యాప్తు అధికారికి సమర్పించాలి.4. బ్యాంక్ మేనేజర్‌కు లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పించాలి

ఖాతా ఫ్రీజ్‌కు సంబంధించిన సమస్యపై ఖాతాదారుడు సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌కు లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పించాలి. దరఖాస్తులో ఖాతా వివరాలు, ఖాతాపై విధించిన ఫ్రీజ్/లియన్ వివరాలు, సంబంధిత రిఫరెన్స్ నంబర్, లావాదేవీల వివరాలు మరియు తమ వద్ద ఉన్న సంబంధిత ఆధారాలను జత చేయాలి. ఖాతాదారుడు సమర్పించిన దరఖాస్తు ఆధారంగా సంబంధిత బ్యాంక్ మేనేజర్ పోర్టల్‌లో ఫిర్యాదును నమోదు చేస్తారు.

ఫిర్యాదు నమోదు చేసిన అనంతరం ొూఎఅశీఔశ్రీవస్త్రవవవత్ / =వటవవీవఅవివ చీబవఎవతీ తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలి. తదుపరి అవసరమైన సమాచారాన్ని లేదా పత్రాలను సంబంధిత బ్యాంకు/అధికారులు కోరినప్పుడు సమర్పించాలి.

**5. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలి**

తమ ఖాతాలోకి డబ్బు ఎలా వచ్చింది, ఎవరి నుంచి వచ్చింది, ఏ కారణంతో లావాదేవీ జరిగింది వంటి వివరాలను సంబంధిత ఆధారాలతో స్పష్టంగా తెలియజేయాలి. సంబంధిత అధికారులు అందించిన సమాచారం మరియు ఆధారాలను పరిశీలించి, దర్యాప్తు మరియు చట్టపరమైన ప్రక్రియకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటారు.ఖాతా ఫ్రీజ్ అయిన వెంటనే స్వయంచాలకంగా అన్‌ఫ్రీజ్ అవుతుందని భావించకూడదు. ఖాతాపై విధించిన ఆంక్షకు కారణమైన సంబంధిత బ్యాంకు/చట్టపరమైన/దర్యాప్తు ప్రక్రియ ప్రకారం తదుపరి చర్యలు కొనసాగుతాయి.



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి** బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయిందని చెప్పి “డబ్బులు చెల్లిస్తే వెంటనే ఖాతాను అన్‌ఫ్రీజ్ చేస్తాం” అని చెప్పే వ్యక్తులను నమ్మకూడదు. పోలీసుల పేరుతో, బ్యాంకు అధికారుల పేరుతో లేదా సైబర్ క్రైమ్ అధికారుల పేరుతో ఎవరైనా వ్యక్తిగత ఖాతాలకు డబ్బులు పంపాలని కోరితే అప్రమత్తంగా ఉండాలి. తమ బ్యాంక్ ఖాతాను ఇతరులు ఉపయోగించడానికి ఇవ్వకూడదు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన డబ్బును ఇతర ఖాతాలకు బదిలీ చేయకూడదు. కమిషన్ కోసం తమ బ్యాంక్ ఖాతాను ఉపయోగించడానికి అనుమతించకూడదు. అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే బ్యాంకును లేదా సైబర్ పోలీసులను సంప్రదించాలి.ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైన వ్యక్తులు ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలి. అలాగే మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా సంబంధిత లావాదేవీలపై సకాలంలో చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ బ్యాంక్ ఖాతాలను ఇతరులకు ఉపయోగించడానికి ఇవ్వకుండా, ప్రతి ఆన్‌లైన్ లావాదేవీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లావాదేవీల విషయంలో వెంటనే సంబంధిత బ్యాంకు మరియు పోలీసు అధికారులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, సూచించారు.

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు.. 25 మూసివేత

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆహార భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు. నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి. వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.



## కాఫీ విత్ కార్యకర్త కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు పట్టణంలో "కాఫీ విత్ కార్యకర్త " కార్యక్రమం లో భాగంగా గూడూరు పట్టణ జనసేన పార్టీ ముఖ్య నేతలతో ఆత్మీయంగా సమావేశం అయిన కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటించి వచ్చిన ప్రతి స్థానాన్ని కైవసం చేసుకొని మన ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్ కీ కానుక ఇద్దాము అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో గూడూరు నగరపంచాయితీ ముఖ్య జనసేన నాయకులు బోజుగు సుభాకర్, టీ యస్ అశోక్, గనుమాల బజారి, బెళగల్ నాగేష్, యస్ దేవదాస్, వెంకటేష్, డి. బాబ్జి, బి.యేసు రాజు,బి అనిల్, నడిపి మాధవరావ్,యూత్ నాయకులు, రాజు,రాకేష్, డేవిడ్ మరియు భారీగా జనసైనికులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ ని కలిసిన పోలకల్ యువకులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు స్థానిక అంశాలు, యువతకు సంబంధించిన విషయాలపై ఆయనతో చర్చించారు. యువతకు పార్టీ అందిస్తున్న ప్రాధాన్యత, భవిష్యత్ కార్యక్రమాలపై కూడా పరిగెల మురళీకృష్ణ తో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సి.బెళగల్ యువమోర్చా అధ్యక్షుడు పచ్చర్ల వీర రాముదు,మునన్న, పులికొండ,మల్లికార్జున,మున్నాభాయ్,రమేష్,సోమశేఖర్,వీరేష్,కృష్ణ,మంజునాథ్,భరత్,నాగవ ద్ది,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

## అహోబిలం లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27 నంది పత్రిక** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కుమారునితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అహోబిలం చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు దేవస్థానం ఏవో రంగరాజు ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారు నరసింహ స్వామిని దర్శించుకున్న ఆమెకు ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబివేణు గోపాలన్ స్వామిఅమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అహోబిలంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27, నంది పత్రిక** సుమారు 12 ఏళ్ల విరామం తర్వాత ఆదివారం అహోబిలంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా శ్రీ గంగమ్మ ఉత్సవం నిర్వహించారు. వర్షాలు సక్రమంగా కురవాలని, గ్రామ ప్రజలందరికి అమ్మవారి ఆశీర్వదాలు ఉండాలని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఈ ఉత్సవం నిర్వహించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రత్యక్షంగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మనసారా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన రైతన్నలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి మన భూములు పాడిపంటలతో కళకళలాడాలని గంగమ్మ తల్లిని కోరుకున్నా నన్నారు. అలాగే మన ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుభిక్షంగా వర్ధిల్లాలని గంగమ్మ తల్లిని మనసారా వేడుకున్నానన్నారు. మన సంప్రదాయాలను, పండుగలను కాపాడుకుంటూ ముందుకు సాగడంలో ఉండే ఆనందమే వేరని ఆమె తెలిపారు. ఈ ఉత్సవంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, పిల్లలు, భక్తులు పాల్గొని గంగమ్మ తల్లి ఆశీర్వాదం పొందారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విశిష్ట వ్యక్తులకు ఘనంగా సన్మానం





**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27 నంది పత్రిక**

ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు సమావేశంఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్బు సమావేశ మందిరంలో అధ్యక్షులు పిచ్చుల మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు పిచ్చుల మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతవారం ధర్మవరంలో జరిగిన సమావేశానికి హాజరయ్యామని ఈ సందర్భంగా ఆ సమావేశంలో మన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కార్యక్రమాల గురించి వివరించినట్లు ఆయన తెలిపారు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు గవర్నర్లు తదితరులు మనం చేస్తున్న సేవా కార్యక్రమాలు తదితర అంశాల గురించి పెద్దల నుండి మంచి ప్రశంసలు లభించాయన్నారు, ప్రముఖ పారిశ్రామికవేత్త రోటరీ క్లబ్ సీనియర్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి ఎం సి వేణుగోపాల్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు సేవా దృక్పథంతో చేసేటివన్నీ నాడు రోటరీ క్లబ్ స్థాపించినప్పటి నుండి నేటి వరకు క్లబ్బు చేస్తున్న సేవలు అమోఘమని అదే పశీధాకొనసాగుతాయని, నేడు ముగ్గురు సన్మాన గ్రహీతలను సన్మానించడం వైద్య వృత్తిలో వారు చేసిన సేవలు అమోఘమని వారందరికీ చిరు సత్కారం చేయడం మన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అదృష్టంగా భావించాలన్నారు.అనంతరం రోటరీ క్లబ్ సీనియర్లు విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు వివరిస్తూ అలాగే క్లబ్బు తరపున సన్మాన గ్రహీతలు వైద్యరంగంలో వారందరూ చేసిన సేవలు. వైద్య వృత్తిని గురించి వివరంగా వివరించారు వారిని సన్మానించుకోవడం మంచి పరిణామన్నారు . ఫాస్ట్ ప్రెసిడెంట్ దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అంటే సౌత్ లోనే మంచి పేరు ప్రఖ్యాతలు లభించాయన్నారు. ఈనాడు మనం సన్మానిస్తున్న సన్మాన గ్రహీతలు వైద్య వృత్తిలో ఫార్మాసిస్టుగా అలాగే పదవి విరమణ పొందిన వారికి వారి సేవలు గుర్తించి ముగ్గురికి సన్మానం చేయడం ఇతరులకు వీరు స్ఫూర్తిగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విన్నర్ విల్ సభ్యులు కూడా సన్మాన గ్రహీతలను వారు చేసిన సేవలు గురించి వివరంగా వివరించారు.అనంతరం రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ సభ్యుల ఆధ్వర్యంలో బండారు పెద్ద దస్తగిరి, టీవీఎస్ ఎన్ చంద్రశేఖర్ కామిరెడ్డి జ్యోతి రాణి విశిష్ట వ్యక్తులను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తమను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ క్లబ్ సెక్రెటరీ గాండ్ల చంద్రసేన పాస్ట్ ప్రెసిడెంట్ విద్యాసంస్థల అధినేత పాపి రెడ్డి క్లబ్బు సీనియర్ కెవి సుబ్బారెడ్డి బ్యాంకు బాలిరెడ్డి రోటరీ క్లబ్ సీనియర్ టీఎస్ సత్యనారాయణ ,మాటీవీ ప్రసాద్, రోటరీ క్లబ్ మాజీ సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్, నిచ్చిన మెట్ల రామయ్య సోముల శేఖర్ రెడ్డి రేపాకుల శ్రీనివాసులు ఎమ్మెస్ నారాయణరెడ్డి శివ చంద్రారెడ్డి , ఇన్నర్ విల్ సభ్యులు బైసాని ఉమామహేశ్వరి, పి గీతా ప్రవల్లిక, ఎం గాయత్రీ దేవి, పి శ్రీలక్ష్మి, జి ఉషారాణి, ఎన్ అనసూయ దేవి, వై కవిత తదితరులు పాల్గొన్నారు





# ఐక్యత,నిబద్ధత జర్నలిస్ట్ లకు రక్షణ





**హక్కుల సాధనకు ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలి**

**ప్రత్యేకంగా జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**సీనియర్ జర్నలిస్ట్ లు సత్తెన్న,బసవరాజు**

**కర్నూలు సిటీ నందిపత్రిక** జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం,రక్షణ కోసం ప్రతి జర్నలిస్టు ఐక్యతతో,నిబద్ధ తతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్టులు సత్తెన్న, బసవరాజు పేర్కొన్నారు.ఆదివారం నగ రంలోని జిల్లా పరిషత్ పార్క్ నందు వ్యవ స్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయ ణ అధ్యక్షతన యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం టయుజెఎఫ్) ముఖ్య నాయకులతో రాష్ట్ర స్థాయి సమితి సమావేశం ఏర్పాటుచేశా రు. సమావేశానికి సీనియర్ జర్నలిస్ట్ లు సత్తెన్న,బసవరాజులు హాజరై మాట్లాడా రు.సమా జంలోని సమస్యలను వెలుగు లోకి తీసుకు రావడంలో జర్నలిస్టులు కీల క పాత్ర పోషిస్తున్నారని,ప్రజల తరఫున ప్రశ్నించే జర్నలిస్టుల సమస్యలను కూడా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకో వాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వ్యక్తిగతంగా కాకుండా సంఘటి తంగా పోరాడితేనే హక్కుల సాధన సా ధ్యమవుతుందని వారు సూచించారు. జర్నలిస్టులకు సొంత ఇల్లు ఒక ప్రధాన సమస్యగా మారిందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యే కంగా జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేసి, అర్హులైన జర్నలిస్టులకు గృహస్థలాలు, గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పథకాలు కాగితాలకే పరిమితం కాకుం డా,అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వాటి ప్ర యోజనాలు అందేలా పారదర్శకమైన వి ధానం రూపొందించాలని కోరారు.జర్నలి స్టుల మధ్య విభేదాలను పక్కనపెట్టి, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కో సం అందరూ ఒకే వేదికపైకి రావాల్సిన అ వసరం ఉందన్నారు.హక్కుల కోసం ప్ర శ్నించే ధైర్యం,వృత్తిపట్ల నిబద్ధత, సహచ ర జర్నలిస్టుల పట్ల ఐక్యత,ఇవే జర్నలి స్టుల బలమని పేర్కొన్నారు.

**జర్నలిస్టులపై ఒత్తిళ్లు,** బెదిరింపులు లేదా వృత్తిపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు పరస్పరం అండగా నిలవాలని, సమస్యలను చట్ట బద్ధమైన మార్గాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జర్నలిస్టు సమస్య అనేది ఒక్కరి సమస్య కాదు...మొత్తం జర్నలిస్టు సమాజం సమ స్య.ఐక్యతతో హక్కుల సాధన కోసం ప్రతి జర్నలిస్టు తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం, భద్రత,గృహ వసతి వంటి అంశాలపై ప్ర భుత్వం ప్రత్యేక దృష్టి సారించి,జర్నలిస్టు కాలనీ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసు కోవాలని వారు కోరారు.అనంతరం జర్న లిస్ట్ ల సమస్యలు రైల్వే పాస్ పునరుద్ధ ర ణ,60ఏళ్ళు వయసు కలిగిన వారికీ పెన్ష న్,గతంలో జర్నలిస్ట్ లకు ఇచ్చిన జగన్నా ధ గట్టు ఇళ్ల స్థలాల ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.ప్రస్తుతం జర్నలిస్ట్ లపై జరుగుతున్న దాడుల కట్టడి చేస్తూ ప్రత్యే క కమిటీ ఏర్పాటుచేయాలి వంటి వాటిపై భవిష్యత్ లో పోరాటాలు సాగించాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పి.యూ సుఫ్ ఖాన్,కర్నూలు జిల్లా అధ్యక్ష,కార్య దర్శులు గిలిగిత్త విజయ్ కుమార్,యు రాజశేఖర్,నాయకులు పరమేష్,వరప్రసాద్, నాగేంద్రుడు,నజీర్,మాలిక్,దామోదరం సంజీవ య్య,వారణాసి ప్రసాద్,మధుసూదన్,ర వి శంకర్ గౌడ్,వజ్రరాజు,మధు,రామకృష్ణ, శ్రీనివాసులు,గోపాల్ రాజ,మల్లికార్జున,ఇతర జర్నలిస్ట్ లు పాల్గొ న్నారు.

# పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లలో ఏది బెస్ట్?

సురక్షితమైన పెట్టుబడి మార్గాలను అన్వేషించే వారికి పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ (టీడీ) ఒక నమ్మకమైన ఎంపిక. అయితే, 3 ఏళ్లు, 5 ఏళ్ల కాలపరిమితి ఉన్న డిపాజిట్లలో దేన్ని ఎంచుకోవాలనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ప్రస్తుత వడ్డీ రేట్ల ప్రకారం (2026 జూలై–సెప్టెంబర్ త్రైమాసికం), రూ.10 లక్షల డిపాజిట్‌పై 5 ఏళ్ల టీడీతోనే గణనీయంగా అధిక వడ్డీ లభిస్తుంది.

**వడ్డీ రేట్లు, రాబడిలో తేడా** ప్రస్తుతం, 3 ఏళ్ల టైమ్ డిపాజిట్‌పై 7.1% వార్షిక వడ్డీ లభిస్తుండగా, 5 ఏళ్ల టైమ్ డిపాజిట్‌పై 7.5% వడ్డీ అందిస్తున్నారు. ఉదాహరణకు, మీరు రూ.10 లక్షలు డిపాజిట్ చేస్తే, 3 ఏళ్ల పథకంలో మీకు సుమారుగా రూ.2.13 లక్షల వడ్డీ వస్తుంది. అదే 5 ఏళ్ల పథకంలో అయితే, దాదాపు రూ.3.75 లక్షల వరకు వడ్డీ ఆదాయం పొందవచ్చు. అంటే, 5 ఏళ్ల ఆప్షన్ ఎంచుకోవడం ద్వారా అదనంగా సుమారు రూ.1.62 లక్షల వడ్డీని ఆర్జించవచ్చన్నమాట. కాకపోతే, మీ డబ్బు రెండేళ్లు అదనంగా లాక్ అయి ఉంటుంది.

**పన్ను ప్రయోజనం, ఇతర వివరాలు**

వడ్డీ రేటులో తేడాతో పాటు, ఈ రెండు పథకాల మధ్య మరికొన్ని ముఖ్యమైన వ్యత్యాసాలు ఉన్నాయి. 5 ఏళ్ల టైమ్ డిపాజిట్‌పై చేసే పెట్టుబడికి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపు ప్రయోజనం లభిస్తుంది.

అయితే, 3 ఏళ్ల డిపాజిట్‌కు ఈ సౌకర్యం లేదు. రెండు పథకాలలోనూ ఆర్జించిన వడ్డీపై మీ ఆదాయపు పన్ను స్లాబ్ ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వడ్డీని త్రైమాసికంగా లెక్కించినప్పటికీ, పెట్టుబడిదారులకు ఏటా చెల్లిస్తారు. జమ చేయని వడ్డీపై అదనపు వడ్డీ (చక్రవడ్డీ) లభించదని గమనించాలి.

**ఏది ఎంచుకోవాలి?**

ఏ పథకాన్ని ఎంచుకోవాలనేది పూర్తిగా మీ ఆర్థిక లక్ష్యాలు, అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీకు స్వల్పకాలంలో డబ్బు అవసరం కావచ్చు అనుకుంటే, 3 ఏళ్ల డిపాజిట్ వైపు మొగ్గు చూపడం మంచిది. అదేవిధంగా, దీర్ఘకాలం పాటు సురక్షితంగా పెట్టుబడి పెట్టి అధిక రాబడి, పన్ను ప్రయోజనం పొందాలనుకునే వారికి 5 ఏళ్ల టైమ్ డిపాజిట్ అనువైనది.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వడ్డీ రేట్లను ప్రతి త్రైమాసికానికి సమీక్షిస్తుంది కాబట్టి, పెట్టుబడి పెట్టే ముందు ఇండియా పోస్ట్ అధికారిక వెబ్‌సైట్‌లో తాజా రేట్లను నిర్ధారించుకోవడం ముఖ్యం. అవసరమైతే ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మేలు.

# ‘సర్’ జ్ఞానేశ్ సంకటంలో సర్కార్!

భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న తీరును ఇటీవలికాలంలో నేనూ పలుమార్లు ఆక్షేపించాను. ‘సర్’ (ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ అమలుపై సీఈసీ, ఆయన సహచర ఎన్నికల కమిషనర్ల (ఈసీ) మధ్య అభిప్రాయ భేదాలను పాత్రికేయురాలు రితికా చోప్రా ఇటీవల బహిర్గతం చేశారు. ఆమె పరిశోధనాత్మక కథనాన్ని ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ ప్రచురించకపూర్వమే ఆ రాజ్యాంగ సంస్థలో పరిస్థితులు సజావుగా లేవన్న వాస్తవం మనలో చాలా మందికి తెలుసు. త్రిసభ్య రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం సమైక్యంగా బాధ్యతలు నిర్వర్తించడం లేదని ఇప్పుడు ప్రజాబాహుళ్యానికీ తెలిసిపోయింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రత గురించి భారతీయ ఓటర్లు కలవరపడుతున్నారు. ఆరోపణలు వెల్లువెత్తుతున్నా జ్ఞానేశ్ కుమార్ నిష్క్రమించడం లేదు. తనపై వచ్చిన నిందారోపణలతో ఎన్నికల సంఘం ప్రతిష్ఠ మసకబారిందనే వాస్తవాన్ని గుర్తించి, నైతిక బాధ్యతతో జ్ఞానేశ్ గౌరవప్రదంగా రాజీనామా చేస్తారని ఆశించవద్దు. ఒక గౌరవనీయుడైన వ్యక్తి ఇటువంటి సందర్భాల్లో ‘వివాదాన్ని పొడిగించి భారత ప్రజాస్వామ్యానికి హాని చేసే ఉద్దేశం నాకు లేదు. కనుక నేను పదవి నుంచి వైదొలుగుతాను’ అని ప్రకటిస్తాడు. ‘నేను ఏ తప్పూ చేయలేదు. అయినప్పటికీ పదవిలో కొనసాగడం ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని ప్రభావితం చేయవచ్చు’ అని కూడా అనవచ్చు. జ్ఞానేశ్ రాజీనామాను ప్రభుత్వం ఆమోదిస్తుంది. చాలా కాలంగా తాము చెప్పినట్లు చేసిన ఈ సివిల్ సర్వీస్ అధికారిని కొంత విరామం అనంతరం ఏదో ఒక దేశానికి భారత రాయబారిగా పంపించవచ్చు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చిన రాజ్యాంగ అధికరణ 370 రద్దు, రామ జన్మభూమి ట్రస్ట్ ఏర్పాటు, సహకార సంఘాలను ఏకీకృత అధికార పరిధిలోకి తీసుకురావడం మొదలైన చాలా వ్యవహారాలలో ఆయన కీలక పాత్ర నిర్వహించారు కనుక ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్‌గా పంపవచ్చు. జ్ఞానేశ్ స్థానంలో సీఈసీగా మరో వీర విధేయుడిని ప్రభుత్వం నియమించుకుంటుంది. అయితే జ్ఞానేశ్ కుమార్ తనంతట తానుగా వెళ్లిపోరు. మరి, ప్రభుత్వానికి ఇది ఆమోదయోగ్యమేనా? జ్ఞానేశ్‌ను ‘నిర్వాచన్ సదన్’ నుంచి గెంటివేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను భావించడంలేదు. జ్ఞానేశ్‌ను సాగనంపేందుకు ప్రభుత్వం విముఖత చూపవచ్చు. ఆయన పట్ల ప్రేమాభిమానాలు ఉండడం అందుకు కారణం కాదు. మరేమిటి? జ్ఞానేశ్ నిష్క్రమణ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది కనుక. యూపీఏ ప్రభుత్వ చివరి రోజులలో చోటుచేసుకున్న ఘటనలు భారతీయ జనతాపార్టీలో ఎవరూ ఇంకా మరచిపోలేదు. ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతిపై వివాదాలు తీవ్రమవుతున్న కొద్దీ, పత్రికలు ప్రభుత్వ పదవులలో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని ఆ వివాదాలను మరింత పెంచేవి. పత్రికలు ఎవరిని లక్ష్యంగా చేసుకున్నా యూపీఏ పెద్దలు సదరు మంత్రులకు ఉద్వాసన చెప్పారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఒత్తిడికి లొంగిపోయే నాయకుడుగా ప్రజలకు కనిపించారు. ఇది యూపీఏకు నష్టదాయకమయింది. ఆరోపణలకు గురైన ఒక మంత్రిని తొలగించినప్పుడు పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై మరిన్ని విమర్శనాస్త్రాలను సంధించేవి. మరింత మంది మంత్రులు రాజీనామా చేయాలనే డిమాండ్ వచ్చేది. ఈ పరిణామాలు అంతిమంగా 2014 సార్వత్రిక ఎన్నికలలో యూపీఏ ఓటమికి దారితీశాయి. యూపీఏ సర్కార్ ఎదుర్కొన్న దయనీయ పరిస్థితులు తన ప్రభుత్వానికి వాటిల్లాలని నరేంద్ర మోదీ ఎందుకు కోరుకుంటారు? అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ మీడియా విమర్శలను ఆయన లెక్క చేయలేదు. నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి ఆయన ససేమిరా అంటారు. ఈ కారణంగానే విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించడంలో తాత్సారం చేశారు. జంతర్ మంతర్ వద్ద అశేష యువజనులు వారాల తరబడి చేసిన నిరసనలు ఆసేతు హిమాచలం దావానలంలా వ్యాపించే ప్రమాదమున్నదని గ్రహించిన తరువాతనే నరేంద్రమోదీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ఆదేశించారు. లేనిపక్షంలో తాను యువజనుల మద్దతు కోల్పోవలసివస్తుందని మోదీ భయపడ్డారు. కాబట్టి, ఒకవేళ ఈ ప్రభుత్వం జ్ఞానేశ్ కుమార్‌ను తొలగిస్తే, అది మోదీకి వేరేదారి లేకపోయినందువల్ల మాత్రమే జరుగుతుంది. మరి, సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ కొనసాగిన పక్షంలో జరిగేదేమిటి? ఓటర్ జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియను, ఎన్నికల వ్యవస్థను ఆయన దుర్వినియోగం చేశారన్న వాస్తవం ప్రజల మనసుల్లో అలాగే ఉంటుంది. పత్రికలను ప్రభుత్వం మచ్చిక చేసుకోగలదుగానీ సామాజిక మాధ్యమాలపై నియంత్రణ సాధ్యమయ్యే విషయం కాదు. అవి సర్వస్వతంత్రాలు. న్యూస్ చానెల్స్ విచక్షణారహితంగా ఇస్తున్న మద్దతు, ‘విశ్వసనీయ వర్గాలు’ ‘మూలాల’ పేరుతో ప్రచారం చేస్తున్న విషకథనాలు ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడంలో విఫలమవుతున్నాయన్న సత్యాన్ని ప్రభుత్వం గ్రహిస్తోంది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల, యువజనుల నిరసనలను అణచివేయడంలో అవేమీ ఉపకరించలేదు. ఎన్నికల సంఘంలో ఏకీభావం లోపించడం గురించి బహిర్గతమైన వాస్తవాలపై ప్రజాగ్రహం చెలరేగకుండా నియంత్రించడమూ వాటిద్వారా అసాధ్యం. అందువల్ల, ప్రజల ఓపికను పరీక్షించడం ఒక్కటే ప్రభుత్వం దగ్గర మిగిలింది. సీఈసీకి ఉద్వాసన చెప్పి తీరాలని డిమాండ్ చేసీ చేసీ జనం విసుగుచెంది మిన్నకుండిపోతారని ఆశిస్తోంది. ఒక వారం తరువాత మీడియా దగ్గర కొత్త విషయాలు ఏవీ ఉండబోవనీ, జ్ఞానేశ్‌పై విమర్శలు పచ్చినిజాలే అయినప్పటికీ అవి పదే పదే పునరావృతమయితే ప్రజలకు తప్పక విసుగుపుట్టిస్తాయని, వారు వాటిని పట్టించుకోవడం మానివేస్తారని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలదృష్టిని మళ్లించేందుకు కొన్ని ‘ఇతర’ అంశాలను తెరపైకి తీసుకువచ్చే అవకాశమూ లేకపోలేదు. జ్ఞానేశ్‌పై మరోసారి ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానాన్ని తీసుకువచ్చి తీరుతాయి కూడా. అయితే లోక్‌సభ స్పీకర్ గానీ, రాజ్యసభ చైర్మన్ గానీ ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు, పెట్టినా దానిపై చర్చించేందుకు అంగీకరిస్తారా? అంగీకరించరు. కొద్ది నెలలక్రితం విపక్షాలు ఇదే సీఈసీకి వ్యతిరేకంగా తీసుకువచ్చిన అభిశంసన తీర్మానానికి పట్టిన గతే తాజా తీర్మానానికీ పడుతుంది. ఎన్నికల సంఘం వ్యవహారాలలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం లేదు కనుక, అత్యున్నత న్యాయస్థానం ఉదాసీనతను ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉపయోగించుకోవచ్చు.ఈ వివాదం రేగడానికి మరో అదనపు కారణం ఢిల్లీలో ‘సర్’ ప్రక్రియలో అవకతవకలే. ఢిల్లీలోని 1.45 కోట్ల ఓటర్లలో 47 లక్షల మంది ఓటర్ల పేరును ‘సర్’ ఎన్యూమరేషన్ దశలోనే తొలగించారు. ముసాయిదా జాబితాలలోని 97 లక్షల మంది ఓటర్లలో 33లక్షల మందికి ‘తార్కిక వ్యత్యాసాలు’ అనే కారణంతో నోటీసులు జారీ చేశారు. దశాబ్దాలుగా ఓటు వేస్తున్నవారిని తమకు ఓటుహక్కు ఉందని నిరూపించుకోవాలని నోటీసు ఇచ్చారు. ఓటర్ జాబితాల నుంచి లక్షలాది ఓటర్ల పేర్లను తొలగిస్తే ప్రజలు ఆగ్రహోదగ్రులు అవ్వరని కేవలం ఒక మోసగాడు లేదా ఒక మూర్ఖుడు లేదా జ్ఞానేశ్ మాత్రమే విశ్వసించగలరు. ఓటర్ జాబితాలపై నెలకొన్న ఈ గందరగోళాన్ని త్వరితంగా పరిష్కరించాలని ప్రభుత్వంలో ఉన్న ఓ పెద్ద మనిషి ఆదేశిస్తే, సీఈసీపై ప్రజాగ్రహం సమసిపోవచ్చు, నిరసనలకు ప్రాధాన్యం పోవచ్చు. మరి, ఇది వాస్తవిక అంచనాయేనా? సమస్యేమిటంటే జ్ఞానేశ్ స్వయంగా ఈ సమస్యలో భాగం. ఒక ప్రభుత్వాధికారిగా విధులు నిర్వహించడంలో ఆయన ఒక అహంకారి. సర్ ప్రక్రియలో ఆయన జోక్యం చేసుకుంటున్నారని విన్నప్పుడు దానిని విశ్వసించనివారెవరూ ఉండరు. జ్ఞానేశ్‌కు ప్రభుత్వం ఇంతగా మద్దతు ఇవ్వడానికి ఒక అవ్యక్త కారణం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి మరో ఐదారునెలల్లో జరగవలసిన ఎన్నికలే. ఆ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని జ్ఞానేశ్ ఘంటాపథంగా చెబుతున్నారు. యూపీ ఎన్నికలలో బీజేపీ పెద్ద మెజారిటీతో గెలిస్తే అధికారపక్షానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా, మోదీ ప్రజాదరణ తగ్గిపోయిందన్న భావనను అది ప్రభావితం చేస్తుంది. దేశ ప్రజల్లో ఉన్న ఆ అభిప్రాయం సమసిపోగలదని మోదీ ప్రభుత్వం భావిస్తున్నందున, దాని వ్యూహంలో జ్ఞానేశ్ ఒక కీలక వ్యక్తిగా ఉండవచ్చు. అయితే, ఎన్నికల సంఘం ఉద్దేశాలు, దాని తీరుతెన్నులపై ప్రజల్లో చాలా అనుమానాలు ఉన్నాయనేది వాస్తవం. ఒకవేళ యూపీలో బీజేపీ మళ్లీ అధికారానికి వచ్చినా ఆ విజయం కనీసం ప్రజల దృష్టిలో చట్టబద్ధమైనది, సమగ్రమైనది కాకపోవచ్చు. జ్ఞానేశ్ విషయంలో ఏం చేయాలన్నది నిర్ణయించుకొనేముందు, ప్రజల ఆగ్రహం ఎంతవరకు కొనసాగగలదో ప్రభుత్వం వేచి చూస్తుంది. ప్రజా వ్యతిరేకత మరింతగా పెరుగుతూ, అది దీర్ఘకాలం నిలబడితే అప్పుడు ఆయన్ని తొలగించడం అనివార్యమవుతుంది. చివరగా ఒక నిష్ఠుర సత్యాన్ని చెప్పక తప్పదు. సీఈసీకి వ్యతిరేకంగా ఉధృతమవుతోన్న ఈ నిరసనల బెడద నుంచి ప్రభుత్వం ఒకవేళ ఎప్పటికైనా బయటపడినప్పటికీ, మోదీ సర్కార్‌కు మంచి రోజులు ముగిసిపోయాయన్న భావనను ప్రజల మనసుల నుంచి చెరిపివేయడం కష్టం. పరిస్థితులు తలకిందులు అయినప్పుడు సంక్షోభాలు వస్తూనే ఉంటాయి.



# పర్యాటక ప్రోత్సాహంలో కడపకు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు ..!




**కళలుసంస్కృతి ద్వారా పర్యాటక అభివృద్ధికి డా. శ్రీధర్ చెరుకూరికి పర్యాటక అత్యుత్తమ అవార్డు**

**పర్యాటకులకు అనుకూలమైన బస్ టెర్మినల్‌గా పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు ఎక్సలెంట్ అవార్డు**

**గండికోట పర్యాటక అభివృద్ధి.. పులివెందుల టూరిస్ట్ ఫ్రెండ్లీ బస్టాండ్‌కు గుర్తింపు**

**గండికోటను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక చర్యలు**

**అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**రాజమహేంద్రవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 27: నంది పత్రిక** గండికోటలో సమగ్ర పర్యాటక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు, పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌ను పర్యాటకులకు అనుకూలంగా తీర్చిదిద్దిన నిర్వహణకు రాష్ట్రస్థాయి అవార్డులు లభించడం జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి దక్కిన గౌరవమని జిల్లా కలెక్టర్, జిల్లా పర్యాటక మండలి చైర్‌పర్సన్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని మంజీరా కన్వెన్షన్ హాలులో.. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, ఎపిటిడిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి కళలు – సంస్కృతి ద్వారా పర్యాటక ప్రోత్సాహం విభాగంలో పర్యాటక అత్యుత్తమ అవార్డును అందజేశారు. అదే కార్యక్రమంలో 202526 సంవత్సరానికి ఉత్తమ పర్యాటక అనుకూల బస్ స్టాండ్ విభాగంలో పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు పర్యాటక శాఖ అత్యుత్తమ అవార్డు లభించింది. పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ. ప్రేమ్ కుమార్, సంబంధిత ఆర్టీసీ అధికారులు అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యాటక రంగ అభివృద్ధి, చారిత్రక వారసత్వ పరిరక్షణ, ప్రకృతి అందాల ప్రాచుర్యం, సాహస పర్యాటకానికి ప్రోత్సాహం, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. గండికోటను కేవలం ఒక చారిత్రక ప్రదేశంగా కాకుండా వారసత్వం, ప్రకృతి, సాహసం, సంస్కృతి కలయికగా ఉన్న అంతర్జాతీయ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పర్యాటక శాఖతో పాటు వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గండికోట అభివృద్ధిలో భాగంగా ఎస్ఏఎస్‌సీఐ పథకం కింద సుమారు రూ.19 కోట్లతో వివిధ మౌలిక వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. 16 కిలోమీటర్ల రెండు వరుసల రహదారి, 24 గంటల విద్యుత్, తాగునీటి సౌకర్యం, పర్యాటకుల సహాయ కేంద్రాలు, లోయ వీక్షణ ప్రదేశాలు, వెలుగులతో కూడిన కోట మార్గాలు, ప్రజా సౌకర్యాల సముదాయాలు, గుర్రపు స్వారీ వంటి సదుపాయాలను అభివృద్ధి చేసినట్లు వివరించారు.గండికోటలో సాహస పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాతి గోడలెక్కడం, తాళ్లతో దిగడం, తాడుపై ప్రయాణం, కయాకింగ్ వంటి సాహస క్రీడలను అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ తెలిపారు. నదీతీర గుడారాల వసతి, నక్షత్ర వీక్షణ, సూర్యోదయ యోగా, కొండ ప్రాంతాల్లో మార్గదర్శక పర్యటనలు వంటి కార్యక్రమాలతో పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మైలవరం జలాశయం పరిసరాల్లోనూ జల క్రీడలు, పర్యావరణ అనుకూల వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ – గండికోట మధ్య కారవాన్ పర్యాటక సేవలు, పర్యాటక వసతుల అభివృద్ధి, దప్పర్ల – మైలవరం ప్రాంతాల్లో పర్యావరణ అనుకూల వసతులు, పడవ విహార కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు గండికోట పర్యాటక ప్రాధాన్యతను మరింత పెంచుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో పెన్నా నది లోయపై రోప్‌వే, అద్దాల వంతెన, ఆకాశ వంతెన, బంగీ జంపింగ్, హాట్ ఎయిర్ బెలూనింగ్ వంటి మరిన్ని ఆకర్షణలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**గండికోట ఉత్సవం ద్వారా దేశవ్యాప్త ప్రచారం..**

2026 జనవరి 11 నుంచి 13 వరకు నిర్వహించిన గండికోట ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ద్వారా గండికోటకు దేశవ్యాప్త ప్రచారం కల్పించామని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఉత్సవంలో ప్రముఖ కళాకారుల సంగీత ప్రదర్శనలు, ధ్వనివెలుగు కార్యక్రమాలు, లేజర్ ప్రదర్శనలు, పరామోటార్ విహారం, హెలికాప్టర్ విహారాలు వంటి కార్యక్రమాలు నిర్వహించామని, వేలాది మంది పర్యాటకులు పాల్గొన్నారని చెప్పారు. దీనివల్ల స్థానిక కళాకారులు, వ్యాపారులు, హోటళ్లు, ఆహార విక్రయదారులకు ఆదాయంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో స్థానిక ప్రజల భాగస్వామ్యానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గండికోటలో ప్రవేశ రుసుము, వాహనాల పార్కింగ్ రుసుముల వసూళ్లను క్రమబద్ధీకరించి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2024 సెప్టెంబరుఎ నుంచి 2026 జనవరి వరకు 1,75,935 మంది పర్యాటకులు, 16,544 వాహనాలు నమోదై రూ.58.40 లక్షల ఆదాయం సమకూరిందని, ఇందులో 80 శాతం పర్యాటక ప్రాంత అభివృద్ధికి, 20 శాతం గండికోట గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు వివరించారు.అదేవిధంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యాటకుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పర్యాటక పోలీసు కేంద్రం, సీసీ కెమెరాలు, ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సేవల అనుసంధానం వంటి చర్యలు చేపట్టామని, భారత పురావస్తు శాఖతో సమన్వయంతో చారిత్రక కట్టడాల పరిరక్షణ పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు.

**పర్యాటకులకు సౌకర్యవంతమైన బస్టాండ్.. పులివెందులకు మరో గుర్తింపు**

పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు లభించిన రాష్ట్రస్థాయి అవార్డు కూడా ప్రయాణికులకు అందిస్తున్న మెరుగైన సౌకర్యాలకు గుర్తింపుగా నిలిచిందని కలెక్టర్ తెలిపారు. బస్ టెర్మినల్‌లో 225 మంది కూర్చునే సదుపాయం, 95 బెంచీలు, నిరీక్షణ మందిరం, 13 మరుగుదొడ్లు, రెండు ఆహార విక్రయ కేంద్రాలు, విచారణ కేంద్రం, ఆటో సౌకర్యం వంటి వసతులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నిరంతర పరిశుభ్రత, 26 చెత్త బుట్టల నిర్వహణ, 15 సమాచార సూచికలు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్, ప్రత్యేక మరుగుదొడ్డి వంటి సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. పులివెందుల బస్ టెర్మినల్ నుంచి 26 ప్రధాన మార్గాలకు వివిధ రకాల బస్సు సర్వీసులు నడుస్తున్నాయని, పట్టణ పరిధిలో ప్రయాణికులకు సులభంగా రవాణా అందుబాటులో ఉండేలా షేర్ ఆటో సౌకర్యం కూడా ఉందని వివరించారు. ప్రయాణికుల భద్రత కోసం 55 సీసీ కెమెరాలతో 24 గంటల నిఘా, భద్రతా సిబ్బంది, ఆర్వో ప్లాంట్ ద్వారా ఉచిత సురక్షిత తాగునీరు, ఎల్ఈడీ దీపాలతో నిరంతర వెలుగు, విచారణ కేంద్రంలో ప్రథమ చికిత్స పెట్టె




వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. టికెట్ కౌంటర్లు, క్యాంటీన్‌లో నగదు రహిత చెల్లింపుల సదుపాయాన్ని కల్పించడంతో పాటు ప్రజా ప్రకటన వ్యవస్థ ద్వారా బస్సుల రాకపోకల సమాచారాన్ని ప్రయాణికులకు అందిస్తున్నామని చెప్పారు.

**అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ అభినందనలు..**

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి లభించిన రెండు రాష్ట్రస్థాయి అవార్డులు ఒక్కరి కృషికి దక్కినవి కాదని, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేసిన సమష్టి కృషికి లభించిన గుర్తింపని డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. గండికోటలో పర్యాటక వసతుల అభివృద్ధి నుంచి పర్యాటకుల భద్రత, పరిశుభ్రత, వారసత్వ పరిరక్షణ వరకు బాధ్యతగా పనిచేస్తున్న పర్యాటక శాఖ అధికారులు, పులివెందుల బస్ టెర్మినల్‌ను పర్యాటకులకు అనుకూలంగా నిర్వహిస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తున్న సిబ్బంది అంకితభావం వల్లే పర్యాటకులకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో వచ్చిన ఈ గుర్తింపు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి మరిన్ని ఉత్తమ అవార్డులను జిల్లాకు సాధించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆకాంక్షించారు.

వైఎస్ఆర్ కడప జిల్లాను చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి, సాహస, పర్యావరణ, గ్రామీణ పర్యాటకానికి సమగ్ర కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ రెండు అవార్డుల ద్వారా జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికీ జిల్లా యంత్రాంగం తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.




## శ్రీ శారదా శిల్పకళా మందిరానికి అరుదైన గౌరవం



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27, నంది పత్రిక** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజమండ్రిలో జరిగిన సమావేశంలో ఆళ్లగడ్డలోని శ్రీ శారదా శిల్పకళా మందిరానికి అరుదైన గౌరవం దక్కింది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా శ్రీ శారదా శిల్పకళా మందిరం అధినేత దురుగడ్డ రవీంద్రాచారి కుమార్తే డి.భువనేశ్వరి ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని పలువురు భువనేశ్వరుని అభినందించారు

## ఊపిరితిత్తుల ఆరోగ్యం మీ చేతుల్లోనే.. ఈ 5 సూత్రాలు పాటిస్తే శ్వాస పదిలం!

ఆధునిక జీవనశైలి, పట్టణాల్లో పెరిగిపోతున్న కాలుష్యం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా శరీరానికి నిరంతరం ఆక్సిజన్ అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను బయటకు పంపే ఊపిరితిత్తుల (ాబఅస్త్రం) ఆరోగ్యాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తున్నారు. 'ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం' (సెప్టెంబర్ 25) సందర్భంగా, ఫరీదాబాద్‌లోని సర్వోదయ హాస్పిటల్ పల్మనాలజీ అండ్ స్లీప్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ పంకజ్ ఛాబ్రా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఐదు సులభమైన అలవాట్లను సూచించారు. హిందుస్థాన్ టైమ్స్ కథనంలో పంచుకున్న ఈ వివరాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.


1. **ధూమపానానికి దూరం** ఊపిరితిత్తుల నష్టానికి ధూమపానం అతిపెద్ద నివారించగల కారణం. సిగరెట్లు, బీడీలు, హుక్కా వంటి పొగాకు ఉత్పత్తుల పొగలో వేలాది రసాయనాలు ఉంటాయి. ఇవి శ్వాసనాళాలను చికాకుపరిచి, ఊపిరితిత్తుల కణజాలాన్ని శాశ్వతంగా దెబ్బతీస్తాయి. దీనివల్ల దీర్ఘకాలంలో సీఓపీడీ (జూ్రాణ), ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు పెరుగుతుంది. కేవలం పొగ తాగడమే కాదు, ఇతరులు వదిలిన పొగను పీల్చడం (సెకండ్ హ్యాండ్ స్మోక్) కూడా ప్రమాదకరమే. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఆస్తమా రోగులను దీనికి దూరంగా ఉంచాలి.

2. **ఇంట్లో స్వచ్ఛమైన గాలి** మనం పీల్చే గాలిలో అధిక సమయం ఇంట్లోనే ఉంటాం. కాబట్టి ఇంటి లోపల గాలి నాణ్యత చాలా ముఖ్యం. దుమ్ము, ధూళి, బూజు, వంట చేసేటప్పుడు వచ్చే పొగ, ఘాటైన రసాయనాలు, అగరబత్తుల పొగ వంటివి శ్వాసకోశ సమస్యలను పెంచుతాయి. వంట గదిలో సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. దుమ్ము పేరుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. గోడలకు తేమ, బూజు పడితే వెంటనే సరిచేయాలి. ఎయిర్ ప్యూరిఫయర్లు కొంతవరకు సహాయపడతాయే తప్ప, వెంటిలేషన్‌కు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి.

3. **శారీరక శ్రమ తప్పనిస** క్రమం తప్పని వ్యాయామం గుండె, శ్వాసకోశ వ్యవస్థల పనితీరును మెరుగుపరుస్తుంది. నడక, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల శరీరం ఆక్సిజన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఇది ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. అయితే, ఇప్పటికే గుండె లేదా ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించిన తర్వాతే వ్యాయామ ప్రణాళికను రూపొందించుకోవాలి.

4. **కాలుష్యం, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ**నగరాల్లో వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో, ముఖ్యంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎక్కువసేపు బయట వ్యాయామం చేయడం లేదా శ్రమించడం వంటివి చేయకూడదు. ఎప్పటికప్పుడు స్థానిక వాయు నాణ్యత సూచికలను గమనించాలి. ఇన్ఫెక్షన్ల సీజన్‌లో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, అనారోగ్యంతో ఉన్నవారికి దూరంగా ఉండటం చాలా అవసరం. ఫ్లూ వంటి వ్యాధుల నివారణకు అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లను వైద్యుల సలహా మేరకు తీసుకోవడం అదనపు రక్షణ కల్పిస్తుంది.

5. **లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు** వదిలించుకోలేని దీర్ఘకాలిక దగ్గు, కారణం లేకుండా వచ్చే ఆయాసం, పిల్లికూతలు (ఽష్ట్రవవఓఱఅస్త్ర), ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి, దగ్గినప్పుడు రక్తం పడటం వంటి లక్షణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. దీనివల్ల ఆస్తమా, సీఓపీడీ, ఇన్ఫెక్షన్లు లేదా ఇతర తీవ్రమైన సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవచ్చు. ముఖ్యంగా ధూమపానం అలవాటు ఉన్నవారు, వృత్తిరీత్యా రసాయనాలు, దుమ్ముకు గురయ్యేవారు స్వీయ వైద్యం మానుకుని నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.



# తిరుపతి జిల్లాను పర్యాటక రంగంలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నూతన విధానాలతో టూరిజం అభివృద్ధికి శ్రీకారం : జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**

**పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచుకుందాం : కమిషనర్ ఎం. జయకృష్ణ.**

**తిరుపతి, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 26: నంది పత్రిక** తిరుపతి జిల్లాను పర్యాటక రంగంలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శిల్పారామం లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎం జయకృష్ణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఆర్డి టూరిజం రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్ రెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ బాలాజీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాను పర్యాటక రంగంలో దేశంలోనే ఒక ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి చేయడానికి రెవెన్యూ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి అవసరమైన భూములన కేటాయించడానికి రెవెన్యూ శాఖ సిద్ధంగా ఉందని, ఇప్పటికే కొన్ని భూములను ఇవ్వడంతో పాటు మరికొన్ని ముందస్తు చర్యల చేపట్టామన్నారు. తిరుపతి అంటేనే ఒక పవిత్రమైన పుణ్యక్షేత్రమని, ఇక్కడ ఆధ్యాత్మిక టెంపుల్ టూరిజంతో పాటు అటవీ శాఖ సహకారంతో ఈకో–టూరిజం కూడా విశేషంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరియు టూరిజం స్పెషల్ సీఎస్ (సి.ఎస్.), ఎండీ ల మార్గదర్శకత్వంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ నేతృత్వంలో సమగ్ర రోడ్‌మ్యాప్‌తో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. సాధారణ రోజుల్లోనే రోజుకు 80,000 నుండి 90,000 మంది వరకు భక్తులు మరియు పర్యాటకులు తిరుపతికి వస్తుంటారని, చుట్టుపక్కల ఉన్న ఇతర దేవాలయాలు, పచ్చదనంతో కూడిన ప్రాంతాలను కలుపుకుని పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.

అందరి ఉమ్మడి సహకారంతో తిరుపతి జిల్లా పర్యాటక రంగంలో సరికొత్త శిఖరాలను చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి జిల్లాలో పర్యాటక రంగాన్ని సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు "డిజిటల్ అజెండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ త్రూ ఇన్సిడెంట్ టూరిజం" అనే థీమ్‌తో ప్రత్యేక ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిని గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విస్తృత చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం తిరుపతికి వచ్చే పర్యాటకులు సగటున 18 గంటలు మాత్రమే ఉంటున్నారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పర్యాటకులను కనీసం 2 నుండి 3 రోజుల పాటు ఇక్కడే ఉండేలా ఆకర్షణీయమైన ప్యాకేజీలు, రంగాలను సిద్ధం చేస్తున్నారు. కేవలం టెంపుల్ టూరిజానికే పరిమితం కాకుండా అగ్రికల్చర్, ఈకో, బీచ్, ఎడ్యుకేషన్, సైన్స్, వెల్నెస్, మైస్ (వీ×జజు – జశీఅటవతీవఅఛివ/జు×ష్ట్రఱబఱ్‌ఱశీఅం) మరియు వెడ్డింగ్ డెస్టినేషన్ టూరిజం రంగాలుగా జిల్లాను అభివృద్ధి చేస్తున్నారు.

అమరావతితో పాటు తిరుపతిని గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, ఇందులో భాగంగా తిరుపతి అభివృద్ధికి రూ. 500 కోట్ల నిధులు రానున్నాయి. పర్యాటకుల సౌకర్యార్థం ఒబెరాయ్, రాడిసన్, మ్యారియట్, ఎలిమెంట్స్, సి.ఆర్.ఆర్ (5–స్టార్), ఎసెన్షియా (3–స్టార్) వంటి ప్రముఖ హోటల్ శృంఖలాలు నూతన ప్రాజెక్టులను ప్రారంభించబోతున్నాయన్నారు. తిరుపతి, మెట్టుకండ్రిగ (రూ. 18 కోట్ల అభివృద్ధి ప్రాజెక్ట్), వెంకటగిరి చీరల క్లస్టర్, మాధవవరం ఉడ్ కార్వింగ్ ప్రాంతాలను టూరిస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నాతన్నారు. దీని ద్వారా స్థానిక స్వయం సహాయక సంఘాలు, చేతివృత్తుల వారి ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రణాళికల ద్వారా జిల్లా స్థూల ఉత్పత్తి పెరగడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రగతి కలగనున్నాయి. బెంగళూరు, చెన్నై వంటి నగరాలతో పోటీపడుతూ తిరుపతిని అన్ని రంగాల పర్యాటక రంగానికి కేంద్రబిందువుగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేస్తున్నట్లు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ తిరుపతికి వచ్చే యాత్రికులకు పరిశుభ్రతను నగరపాలక సంస్థ అందిస్తోందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా పరిసరాల పరిశుభ్రతను, చెత్త నిర్వహణపై ప్రభుత్వాలు అందిస్తున్న సూచనలను పాటిస్తే ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. అధునాతన సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ టూరిజం రంగంలో రాష్ట్రం నూతన మార్పులకు శ్రీకారం చుట్టిందని, మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com